విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 15 నవంబరు 2025 8 పేజీలు

కార్మిక హక్కులపై సమష్టి దాడి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కార్మికుల హక్కులపై కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు సమిష్టి దాడి చేస్తున్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య అన్నారు. గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన వెంకటసుబ్బయ్య కార్మిక సమస్యలపై ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎత్తిచూపారు. కార్మికులకు కేంద్రంలోని ప్రధాని మోదీ ప్రభుత్వం నుంచి రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరకు నాయకులంతా ద్రోహం చేశారని మండిపడ్డారు. 40 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా ప్రభుత్వాలు కార్మికుల భద్రతను, హక్కులను తొక్కేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల 46 వేలకు పైగా పెండింగ్‌లో ఉన్న క్లైమ్లను వెంటనే పరిష్కరించి నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 50 ఏళ్లు నిండిన ప్రతి కార్మికునికి నెలకు రూ.6వేలు పెన్షన్ అందించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. నాడు కార్మిక హక్కుల కోసం నిజంగా పోరాడిన ఏకైక సంఘం ఏఐటీయూసీ మాత్రమే నన్నారు. నేడు కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో పలు కార్మిక సంఘాలు ఆవిర్భవించినప్పటికీ, అవి ప్రజల ప్రయోజనాల కోసం కాకుండా రాజకీయ పబ్బం గడపడానికి పనిచేస్తున్నాయని విమరిశంచారు. అయితే ఏఐటీయూసీ మిగతా 2 లో

ఆక్వా రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : నందివాడ గ్రామంలోని ఆక్వా చెరువులను శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఆక్వా రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేయడానికి ఎంతసమయం పడుతుందన్న అంశాన్ని అదికారులు ఆచరణాత్మకంగా చూపించారు. సాంకేతిక సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నుంచి విద్యుత్ రాయితీలు, ఇతర పథకాల వంటి ప్రయోజనాలను పొందాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ఎక్కువమంది సిబ్బందిని వినియోగించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో సుబ్బరాజు అనే ఆక్వా సాగు రైతుతో ముఖాముఖి మాట్లాడి సాగు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీఓ జి.బాలసుబ్రహ్మణ్యం, మత్స్యశాఖ జిల్లా అధికారి అయ్యా నాగరాజు, మండల తహశీల్దార్ గురుమూర్తి, మత్స్య అభివృద్ధి అధికారులు, తుమ్మలపల్లి సర్పంచ్ సింగాల రాధాకృష్ణ ఆక్వారైతులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల పేరిట..

అదనపు ఛార్జీలు మోపే కుట్ర

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలను అదుపులో పెట్టలేకపోవడం వల్ల ప్రజలపై తీవ్రమైన ఆర్థికభారం పడుతోందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ సమావేశానికి చిన్నకాకాని శాఖ కార్యదర్శి కటారి జేసుదాస్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరిట ప్రజలపై అదనపు ఛార్జీలు మోపే కుట్ర జరుగుతోందన్నారు. ఇంధన ధరల పెరుగుదలతో రైతు, కార్మిక, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కితీసుకోవాలని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర, కార్మిక వర్గానికి తగిన పారితోషికం, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నిరుపేదలకు స్థలంతో పాటు గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ డిసెంబర్ 26 నాటికి శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రతి శాఖలోనూ ఎర్రజెండాలను ఎగర వేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో ముగింపు సభ కూడా మిగతా 2 లో

ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం: సీపీఐ పిలుపు మేరకు సామాజిక న్యాయం ఆత్మగౌరం సమానత్వ సాధన కోసం దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈనెల 18న ఉదయం పదకొండు గంటలకు కృష్ణాజిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నాలో బీసీ సంఘాలు, వెనకబడిన కులాలు, మైనార్టీలు పాల్గొనాలని నియోజకవర్గ సమావేశంలో పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాగేశ్వరమ్మ ఆధ్వ ర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, అదేవిధంగా పార్టీ సభ్యత్వం ఈ నెల 30లోపల చెల్లించాలని, ఇళ్ల స్థలాల సమస్యలపై ఆందో ళన చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఒడుగు చైతన్య కుమార్, సహాయ కార్యదర్శి యర్రం శెట్టి ఈశ్వరరావు, సీపీఐ నాయకులు తాటిపర్తి రామకృష్ణ, మోదుమూడి రామారావు, ఓడుగు రత్నకుమారి, మోక సునీత ఉన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

- సమస్యల సాధన ఏపీఎన్జీవోతోనే సాధ్యం
- ఎన్‌జీవో నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్

విశాలాంధ్ర-విజయవాడ: 75 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీ ఎన్జీవో ద్వారా అనేక సమస్యలపై రాజీలేని పోరాటాల ఫలితంగా ఉద్యోగులు నేడు ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలను పొందుతున్నారని ఏపీఎన్జీవో నగర అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ తెలిపారు. అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నగర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బందర్ రోడ్డులోని రహదారులు, భవనాల శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఆర్ అండ్ బీ శాఖలో గజిటెడ్, ఉన్నత అధికారులు సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.వి.భాస్కరరావు, ఈఈ ఎన్.కృష్ణనాయక్, డీఈలు ఎం.శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణరావు, చాముండేశ్వరితో పాటు ఉద్యోగులు టీవీ రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, డీవీ రమణ తదితరులకు సభ్యత్వ నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ. విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ నాయకత్వంలో ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడడం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిడి వల్లే గత ఆరు సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నేతలను పిలిపించి సమస్యలు మిగతా 2 లో

భవన నిర్మాణ కార్మిక సదస్సును

జయప్రదం చేయండి

8లో

మొదటి పేజీ తరువాయి

కార్మిక హక్కులపై సమష్టి దాడి

మాత్రం కార్మికుల కోసం, వారి హక్కుల కోసం నిత్యం రణరంగంలో నిలబడే సంఘమని స్పష్టం చేశారు. వర్గపోరాటం అనివార్యమని, వర్గపోరాటం ద్వారానే కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయన పునరుద్ఘాటించారు. ఏఐటీయూసీ ఈ దిశగా పోరాటాలను మరింత బలపరుస్తుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి రమేష్, గుంటూరు నగర కార్యదర్శి రావుల అంజిబాబు, ముఠా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా చిన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల పేరిట.. అదనపు ఛార్జీలు మోపే కుట్ర

జరుపుకోవాలని ఈ వందేళ్ల కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సాధించిన విజయాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తిరుపతయ్య పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబులు మాట్లాడుతూ దళిత గిరిజన మైనార్టీలపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు అన్నారు. సామాజిక న్యాయ సమానత్వ ఆత్మగౌరవం కోసం నవంబర్ 18న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించినట్లు
వారు తెలిపారు. ఈ నెల 27, 28 తేదీలలో పార్టీ శిక్షణ తరగతులకు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ శత వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చేయడానికి మండల గ్రామాలలో నుంచి పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలివెళ్లాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రముఖ కవి, రచయిత అంజేశ్రీకి, సీపీఐ సీనియర్ నాయకులు, నవులూరు గ్రామ శాఖ కార్యదర్శి, కార్మిక వర్గ నాయకుడు గోహర్ జానీకి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.
ఈ సమావేశంలో చిన్నకాకాని గ్రామ శాఖ సహాయ కార్యదర్శి ఇంటూరి గోపిరాజు, సీపీఐ సీనియర్ నాయకులు పడవల సత్యనారాయణ, జూట్రూ శంకర్రావు, పొదిలి మరియదాసు, కుక్కమాల ధను, జవ్వాది సాంబశివరావు, ఆత్మకూరు గ్రామ శాఖ కార్యదర్శి జాలాది విజయేందర్ రావు, పంతగాని మరియదాసు, గజవల్లి వెంకటకృష్ణ, జాలాది నవీన్, జాన్ సైదా, తాడిబోయిన నరేంద్ర, మహంకాళి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఒక విడత కరువు భత్యం మంజూరు చేయడంజరిగిందన్నారు, దీనితో పాటు 60 రోజుల్లో హెల్త్ కార్డు సేవలను ఉద్యోగులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా హెల్త్ కార్డులను ఇన్సూరెన్స్ పరిధిలోకి తీసుకురావడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. డీఏ మంజూరుకు సంబంధించిన జీవో విడుదలలో ఏర్పడిన ఇబ్బందులు, గందరగోళాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి 24 గంటలలో జీవోను సవరణ చేయించిన ఘనత ఏపీఎన్జీవోదేనని అన్నారు.
విద్యాసాగర్ నాయకత్వం, పోరాటపటిమపై నమ్మకంతోనే సభ్యత్వ నమోదుకు పెద్దఎత్తున ఉద్యోగులు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్‌కె నజీరుద్దీన్, జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, కోశాధికారి బి.సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులు కె.శివలీల, కె.శివశంకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

యువతకు వాగ్దానాలు కేవలం మాటలే: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనలో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగు తాయని ఇచ్చిన హామీలు పూర్తిగా విఫలమయ్యాయని, నిరుద్యోగ యువతను నిరాశలోకి నెట్టివేశారని సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం రాత్రి మంగళగిరి ద్వారకా నగర్‌లోని నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ నివాసంలో సీపీఐ శాఖ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సందుపట్ల భూపతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోని కీలక రంగాలన్నీ మోదీ పాలనలో బలహీనపడి, కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, పరిశ్రమ, వ్యవసాయం వంటి రంగాలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని అన్నారు. ఉద్యోగాల సృష్టిపై ఏ చర్యలు లేకుండా వేలాది ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీక రణ వైపు మళ్లించడం వల్ల నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. సీపీఐ వంద సంవత్సరాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 26న చలో ఖమ్మం మహాసభను జయప్రదం చేయాలని అన్నవరపు ప్రభాకర్ పిలుపునిచ్చారు. సీపీఐ నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడిదారుల, కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకే ప్రాముఖ్యత ఇస్తోందని, సాధారణ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వం న్యాయం కోసం ఈ నెల 18వ తేదీన రాష్ట్రంలోనే అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగు ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాఖ సహాయ కార్యదర్శి కోడూరు శివాజీ, ముక్కంటి, ఉయ్యాల సత్యనారాయణ, బాపనపల్లి శంకర్రావు, దేవర వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, తోటా శివశంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సదస్సును

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు : గుంటూరులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఈ నెల 16న ఉదయం 10 గంటలకు జరిగే భవన నిర్మాణ కార్మిక సదస్సును జయప్రదం చేయాలని శుక్రవారం పొన్నూరులో ఐలాండ్ సెంటర్‌లో, షరాబజార్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులు ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ మెంబర్, సెంట్రింగ్ యూనియన్ ప్రెసిడెంట్ గుంటూరు ఏడుకొండలు, ఏఐటీయూసీ పట్టణ నాయకులు కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పెద్దిరాజు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హెబ్రీజర్ బాబు, ట్రెజరర్ శివాజీ, బోర్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బ్రహ్మం, ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంతకాల సేకరణ

విశాలాంధ్ర-తాడికొండ : ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ తాడికొండలోని పెద్ద మసీదు సెంటర్‌లో శుక్రవారం ముస్లింల సంతకాల సేకరణ చేపట్టారు. మధ్యాహ్నం నవాజ్ అనంతరం గ్రామంలోని ఐదు మసీదుల సెంటర్ల నుంచి ముస్లింలు హాజరై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సంతకాలు చేశారు. కార్యక్రమంలో వైసీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వనమా వజ్రబాబు, పార్టీ మండల అధ్యక్షులు వంగా పోలారెడ్డి, సైదా, ఖలీల్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

షేక్ అబ్దుల్ బాసిత్, తండ్రి నాసర్ వలి, R/o. మాచర్ల టౌన్, పల్నాడు జిల్లా అనువారు శ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు నందు తనను దివాలా తీసినట్లు ప్రకటించమని నక్షత్రపు ప్రసాద్ మరియు ఇతరులపై ఐ.పి. నెం:38/2025ను దాఖలుచేసియున్నాడు. ఉన్న యదార్థము యావన్మందికి తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

షేక్ గాలిం సాహెబ్
పిటిషనర్ తరపున న్యాయవాది, మాచర్ల - 522426.

దస్తావేజు పోయినది

హైదరాబాద్, అమీనాపూర్, శ్రీవాణి నగర్, వెంకటాద్రి రెసిడెన్సీ, ప్రస్తుతం: గుంటూరు సిటీ, బ్రాడీపేట 2/12వ లైను, సత్య నివాస్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.403రు కాపురస్తులు (లేటు) మల్లాది చంద్రమౌళి వెంకట ప్రసాద రావు గారి కుమారుడు **మల్లాది సతీష్** (సెల్: 7702293490) అను నేను తెలియజేయునది- నా తండ్రి మల్లాది చంద్రమౌళి వెంకట ప్రసాద రావు గారు ది.22-08-2001న మరణించినారు. నా తండ్రి గారి పేరిట ది.05-08-1987న సత్తెనపల్లి ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 1888/1987 ఒరిజినల్‌ను నేను ది.08-11-2025న నల్లపాడు ఎస్ఆర్ఓ సమీపంలోని ఫొటోస్టాట్ సెంటర్ వద్ద జిరాక్సు తీయించుకుని తిరిగి నల్లపాడు ఎస్ఆర్ఓకు వెళ్లుచుండగా ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

NIRMALA COLLEGE OF PHARMACY
(AUTONOMOUS)
(Approved by PCI New Delhi and affiliated to ANU)
ATMAKURU (VIL), MANGALAGIR (MD), GUNTUR (Dist)
Ph: 08645-236722, 236255, Mobile: 6281592292

NOTIFICATION FOR SPOT & CATEGORY 'B' SEATS

Eligible candidates for 1st year PG M. Pharmacy admission can apply for the academic year 2025-26 under Management Seats (Cat- 'B'). Applications are collected from the college office from 10 am to 5 pm. Last date of submission 17-11-2025.

M. Pharmacy (Pharmaceutics)-,M. Pharmacy (Pharm. Analysis) –4 M. Pharmacy (Pharmacology) –4 , M. Pharmacy (Regulatory Affairs – 4 & Pharm D(PB)-3

14-11-2025 Secretary/ Correspondent

KALLAM TEXTILES LIMITED
CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids : corp@kallamtextiles.in & accsp@kallamtextiles.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30th SEPTEMBER, 2025

(Rs.in Lakhs,except per share data)

PARTICULARS	Quarter ended			Half - year ended		Year ended
	30.09.2025 (Unaudited)	30.06.2025 (Unaudited)	30.09.2024 (Unaudited)	30.09.2025 (Unaudited)	30.09.2024 (Unaudited)	31.03.2025 (Audited)
Total income from operations (net)	7351.05	4879.77	7238.04	12230.82	12845.64	25670.85
Net Profit/(Loss) for the period (Before after tax, exceptional and extraordinary items)	(1915.87)	(1784.40)	(1903.62)	(3700.27)	(3352.01)	(6425.07)
Net Profit/(Loss) for the period (Before tax and after exceptional and extraordinary items)	(1915.87)	(1784.40)	(1903.62)	(3700.27)	(3352.01)	(7182.66)
Net Profit/(Loss) for the period (After tax and after exceptional and extraordinary items)	(1928.21)	(1796.74)	(1294.31)	(3724.94)	(2231.32)	(4736.96)
Total Comprehensive income/(Loss) for the period (includes profit after tax and other comprehensive income net of tax)	(1915.87)	(1784.40	(1281.97)	(3700.27)	(2206.65)	(4678.91)
Equity Share Capital	1056.21	1056.21	1056.21	1056.21	1056.21	1056.21
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)					1708.60	(747.07)
Earnings Per Share (EPS) (of 2/- each)						
a) Basic & Diluted EPS before extraordinary items	(3.65)	(3.40)	(2.45)	(7.05)	(4.23)	(8.97)
b) Basic & Diluted EPS after extraordinary items	(3.65)	(3.40)	(2.45)	(7.05)	(4.23)	(8.97)

Note: The above mentioned results are an extract of the detailed format of unaudited Financial Results for the Quarter ended 30th Sept, 2025 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of unaudited Financial Results for Quarter and Half year ended 30th Sept, 2025 are available on the Stock Exchange website. **(www.bseindia.com)** and the Company's Website **(www.ksml.in)**

Place : Chowdavaram
Date : 14-11-2025

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN: 00018677

వేలము ప్రకటన

మహారాజశ్రీ గురజాల Xవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో
E.P.No. 49/2024 in AOP No.131/2016
బిట్వీన్:
M/s. Shriram City Union Finance Limited, Guntur Branch rep by its Authorised Person / Office Assistant. -DHr
And
1) Kotha Vara Prasad and Another -JDrs

పై నంబరు ఎగ్జిక్యూషన్ పిటీషనులో 1వ జెడిఆర్ అయిన **శ్రీ కొత్త వరప్రసాద్ గారికి** సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు కలిగియున్నది. ఈ కేసులో జప్తు కాబడిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని శ్రీకోర్టు వారు బహిరంగ వేలము వేయుటకు **ది.12-12-2025 తేదీకి** వాయిదా వేసియున్నారు కనుక వేలములో పాల్గొనదలచిన వారు పై **తెలిపిన తేదీన ఉదయము గం. 10-30 ని.లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి వేలములో పాల్గొనవలసినది.

వేలము వేయబోవు ఆస్తి వివరములు:
గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిష్ట్రేషన్ జిల్లా, వినుకొండ సబ్ జిల్లా, వితంరాజుపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, బ్రాహ్మణపల్లి గ్రామము, డి.నెం. 165/1 నందు య॥ 10.78 సెంట్లు మరియు డి.నెం. 165/1C నందు య॥ 5.30 సెంట్లు తదుపరి సబ్ డివిజన్ ప్రకారం డి.నెం. 165/1A నందు య॥ 3.15 సెంట్లలో య॥ 0.92 సెంట్లు, 165/1B నందు య॥ 0.06 సెంట్లు, 165/1C నందు య॥ 1.34 సెంట్లులో య॥ 0.97 సెంట్లు మరియు డి.నెం. 165/1E నందు య॥ 0.45 సెంట్లు వెరశి మొత్తము య॥ 2.40 సెంట్లలో "బాలాజీ ఎస్టేట్స్" నందు 211.57 చ॥గ॥ లేదా 176.894 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.5 ఇంటి స్థలము మరియు అందులో 930 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము. **సరిహద్దులు: తూర్పు:** M/s.విని వెంచర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ యొక్క స్థలము - 38.2 అ॥; **పడమర:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు - 38 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం.6 లోని స్థలము - 52 అ॥; **దక్షిణం:** ప్లాట్ నెం.4 లోని స్థలము - 48 అ॥. ఈ పై హద్దుల మధ్యలోని "బాలాజీ ఎస్టేట్స్" నందు 211.57 చ॥గ॥ లేదా 176.894 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.5 ఇంటి స్థలము మరియు అందులో 930 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనము. (వినుకొండ యస్.ఆర్.ఓ. నందు డాక్యుమెంట్ నెం. 3372/2011 ప్రకారము ఆస్తి).

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

డి.హెచ్.ఆర్. విలువ	:	15,00,000/-
అమీనా విలువ	:	30,00,000/-
హియరింగ్	:	ది.12-12-2025
ఫర్దర్ హియరింగ్	:	ది.19-12-2025

లంకా వంశీకృష్ణ, డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది
హెచ్.నెం.3-21-2, (బి-1/8), 2వ లైను, రవీంద్ర నగర్, గుంటూరు-522006. ఫోన్: 0863-2952914.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ ఫర్ ఎక్సైజ్ వారి కోర్టులో
ఓ.యస్. నెం. 14/2025
బిట్వీన్ :
పటేల్లా వెంకట నాగేశ్వరరావు(Pathella Venkata Nageswara Rao) ...వాది
మరియు
గోగన జవహర్ బాబు వగైరాలు ...ప్రతివాదులు
టు:
గోగన జవహర్ బాబు, తండ్రి.సూర్యనారాయణ, పోస్టల్ కాలనీ 3వలైను, గుంటూరు.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.18-02-2026కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.18-02-2026

కె.ఎ.విల్సన్, వాది తరపు అడ్వకేట్,
2/3 బ్రాడీపేట, గుంటూరు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ ఫర్ ఎక్సైజ్ వారి కోర్టులో
ఓ.యస్. నెం. 19/2025
బిట్వీన్ :
పటేల్లా వెంకట నాగేశ్వరరావు(Pathella Venkata Nageswara Rao) ...వాది
మరియు
గోగన జవహర్ బాబు వగైరాలు ...ప్రతివాదులు
టు:
గోగన జవహర్ బాబు, తండ్రి.సూర్యనారాయణ, పోస్టల్ కాలనీ 3వలైను, గుంటూరు.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.18-12-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.18-12-2025

కె.ఎ.విల్సన్, వాది తరపు అడ్వకేట్,
2/3 బ్రాడీపేట, గుంటూరు.

గ్రామాల్లో పార్టీ క్యాడర్ పెంచాలి: ముప్పాళ్ల

విశాలాంధ్ర-తాడికొండ/తుళ్లూరు : గ్రామాలలో సీపీఐ క్యాడర్ పెంచుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. రాజధాని గ్రామమైన తుళ్లూరులో శుక్రవారం నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడారు. సీపీఐ పుట్టుక, ప్రాధాన్యత, విశిష్టత గురించి చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ-గుంటూరు నగరాల మధ్య రాజధాని నిర్మాణం జరగాలని సీపీఐ ఆనాడే కోరిందని గుర్తుచేశారు. అమరావతి రాజధాని ఉద్యమంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలిచి అనేక పోరాటాలు కొనసాగించామని అన్నారు. సమసమాజ స్థాపన కుల, మతాలకతీతంగా పార్టీ పనిచేస్తుందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో సీపీఐ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మోదీ జపం చేస్తున్నారని మండిపడ్డారు. రాజధాని గ్రామాలలో పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రహదారులు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జనగణ మనతోపాటు కులగణన జరగాలని కోరారు. అలాగే డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరిగే సీపీఐ శత వార్షిక ఉత్సవాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘాలకు కాకోతు ఈశ్వరరావు, తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్రావు, యాకోబు, రేపూడి శ్రీనివాసరావు, తోకల అనురాధ, ఖమ్మంపాడు దేవుని దయ, గుర్రంకొండ సత్యానందం, తోకల జయమ్మ పాల్గొన్నారు.

శ్రీశైలం దేవస్థానం అభివృద్ధికి కృషి: బోడేపూడి

విశాలాంధ్ర- గుంటూ రు వైద్యం : దేశంలోని ప్రసిద్ధ జ్యోతిర్లింగ శైవ క్షేత్రా లలో ఒకటైన శ్రీశైలం దేవస్థానం అభి వృద్ధికి కృషి చేస్తానని పాలకమండలి సభ్యులు బోడేపూడి వెంకట సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వర స్వామి వారి వీధిలోని జిల్లా సీనియర్ సిటిజన్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యాలయం సమావేశ మందిరంలో కట్టా వలరాజు, సుందర మ్మల ఆధ్వర్యంలో బోడేపూడి వెంకటసుబ్బారావు, ధర్మపత్ని రాజ్యలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. సభకు సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మన్నే సుబ్బారావు అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రేరా పాలకమండలి సభ్యులు దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పిన్న వయసులోనే పవిత్ర పుణ్యక్షేత్రానికి సేవ చేసే అధికారం రావడం పూర్వజన్మ సుకృతమన్నారు. కమ్మ జన సేవా సమితి గౌరవ అధ్యక్షులు సామినేని కోటేశ్వ రరావు మాట్లాడుతూ దైవ కార్యంలో సేవ చేసే అదృష్టం ద్వారా పదవికి న్యాయం చేసేలా కృషి చేయాలని కోరారు. భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షులు బొల్లెపల్లి సత్యనారాయణ, జివి రాయుడు, మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, పాటిబండ్ల నాగేశ్వరరావు, సర్వీస్ ఆర్గనై జేషన్ కార్యదర్శి కోగంటి బసవ నందికేశ్వరరావు, వెంకట సుబ్బారావు అభిమానులు, సీనియర్ సిటిజెన్లు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అఖిల భారత సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరం (ఏఐఎస్ఈఎఫ్) సాంకేతిక భాగస్వామి అయిన వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుఎస్ఓ), గుంటూరులోని ఐటీసీ వెల్కమ్‌లో 4వ జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు 2025 యొక్క మొదటి రోజును శుక్రవారం అధికారికంగా ప్రారంభించింది. మొదటి రోజు ఆహార భద్రత, అగ్రిటెక్ ఆధారితమైన అభ్యాసం, వ్యవసాయ ఆవిష్కరణల సంఘాల ద్వారా సమగ్ర వృద్ధిపై చర్చలు జరిగాయి. డబ్ల్యుఎస్ఓ చైర్మన్ రామ్‌కుమార్ మీనన్ తన ప్రారంభోపన్యాసంలో ఆహార భద్రతను బలోపేతం చేయడం, సుగంధ ద్రవ్యాల రంగంలో వృద్ధిని పెంచడం అనే సమావేశం యొక్క జంట లక్ష్యాలను గురించి వివరించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ సైంటిఫిక్ ప్యానెల్ ఆన్ పెస్టిసైడ్ రెసిడ్యూస్ ఛైర్పన్ డాక్టర్ పరేష్ షా, సుగంధ ద్రవ్యాల సరఫరా చైన్ యొక్క సమగ్రత, వృద్ధికి పునాది అని చెబుతూ, "పొలం నుండి పళ్లెం వరకు, ఆహార భద్రత మన మార్గదర్శక సూత్రంగా ఉండాలన్నారు. మన వ్యూహాలు నమ్మకం లేదా జాడను గుర్తించడంలో ఎటువంటి అంతరాన్ని వదిలివేయకూడదన్నారు. సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎబి రెమాశ్రీ రైతుల జీవనోపాధిని మార్చడంలో సాంకేతికత, వ్యాప్తి పాత్రను వివరించారు. ఈ సమావేశంలో రైతు-ఉత్పత్తి సంస్థలు (ఎఫ్‌పీఓలు), ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, రెగ్యులేటర్లు, రైతులు పాల్గొన్నారు.

అందెశ్రీ రచనలు అజరామరం

విశాలాంధ్ర-తెనాలి : అక్షర జ్ఞానం లేని అందెశ్రీ పద్యాలు పాటలు రాసి జనం నోళ్ళలో నీరాజనమయ్యాడని, అక్షరం వెలుగులో నిరం తరం ప్రకాశిస్తూ ఉంటారని వక్తలు పేర్కొని నివాళులర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్లామ్ కార్యాలయ ప్రాంగణంలో అభ్యుదయ కళా సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో అందెశ్రీ సంతాప సభ శుక్రవారం జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లి ముంత కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ అందెశ్రీ ప్రజల గొంతుకల్లో పాటయ్యాడ న్నారు. బీద స్థితి నుంచి కష్టాలు అనుభవిస్తూ చాకిరీ చేసి జీవించారన్నారు. పాటలే అమ్మ నాన్న ప్రజలు అని గర్వంగా చెప్పేవాడన్నారు. అందెశ్రీ నోటి నుంచి వచ్చిన ప్రతి పద్యం, పాట ఆయన జీవితానికి దర్పణం అయిందన్నారు. సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ మాట్లా డుతూ పల్లె నీకు వందనాలమ్మ, మాయమై పోతున్నడమ్మా, వెళ్ళిపోతున్నావా తల్లి, గలగల గజ్జల బండి వంటి ఎన్నో పాటలు అందెశ్రీ గళం నుంచి జాలువారాయని కొనియాడారు. ప్రారంభంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సభలో నటులు శ్రీనివాసరెడ్డి, ఐజేయూ సభ్యులు ఓతుకోలు మార్కండేయులు, బి.సుధాకర్, రామకృష్ణారెడ్డి, సునీల్, కన్నిగంటి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక బృందా వన్ గార్డెన్స్ లోని మహి ళా బాలల గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయని ఆ గ్రంథాలయ అధికారి బి.శకుంతల తెలిపారు. చిల్డ్రన్ డే సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు చావ బోసు, రావెల సాంబశివరావు, నల్లమోతు రామారావు, సిహెచ్.శ్రీనివాసరావు, శ్రీ ఎన్.సాంబశివరావు, ఎ.మోహనరెడ్డి, ఎవికె సుజాత పాల్గొన్నారు. కమిటీ వారు మాట్లాడుతూ పుస్తక పఠనం, గ్రంథాలయ ప్రాముఖ్యత, సమయపాలన, నేటి సమాజం గురించి విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ యలమంచిలి శివాజీని ఆ గ్రంథాలయ పాలకురాలు బి. శకుంతల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూళ్ళ విద్యార్థినీ విద్యార్థులు , గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి. సుధాకర్, లక్ష్మి, 85 మంది పైగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

వీధిదీపాల సమస్యపై సీపీఐ నాయకులు వినతి



విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకాని గ్రామంలో నెల కొన్న వీధిదీపాల సమస్యపై సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చినకాకాని గ్రామంలోని యార్లగడ్డ సుబ్బారావు కాలనీ, సత్రం రోడ్డుతో పాటు హైవే పరిసర ప్రాంతాల్లో దీపాలు గత కొంతకాలంగా వెలగకపోవడంతో ప్రజలు చీకట్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. వీధిదీపాల మరమ్మతులకు వెంటనే ఎలక్ట్రిషియన్‌ను పంపేలా చర్యలు తీసుకోవాలని 2వ సచివాలయం కార్యదర్శి ప్రతిమకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. గ్రామానికి శాశ్వత ఎలక్ట్రిషియన్‌ను నియమించాలని కూడా వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కటారి జేసుదాస్, గ్రామ సహాయ కార్యదర్శి ఇంటూరి గోపిరాజు, పడవల సత్యనారాయణ, జూట్రూ శంకర్రావు, పొదిలి మరియదాసు ఉన్నారు.

'జైన్' హై స్కూల్‌లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంగడి గుంటలోని జైన్ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని శుక్ర వారం సందడిగా, అట్ట హాసంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లా డుతూ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని ప్రతి ఏడాది బాలల దినోత్సవంగా జరుపుకుంటాం అన్నారు. ప్రతి విద్యార్థి లోనూ అపారమైన ప్రతిభ నిక్షిప్తమై ఉంటుంది. ఆ ప్రతిభను వెలికితీయడం, వారిని సమాజానికి ఉపయోగకరమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ జాన్ సైదా మాట్లాడుతూ బాల్యం జీవితంలో అత్యంత పావనమైన, నిర్మలమైన దశ అని, ఈ వయస్సులో పిల్లలకు ఇచ్చే విద్య, విలువలు, మార్గదర్శకత వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతుందన్నారు. ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ, ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసు బాబు, మైనార్టీ నాయకులు ఎస్ఎస్‌పీ జాదా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుమేధలో ఘనంగా బాలోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో బాలో త్సవం ఘనంగా నిర్వహిం చారు. స్కూల్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 20 రోజుల క్రితమే సుమేధ బాలోత్సవ్-8 పేరున ఈ ఉత్సవాలను మొదలు పెట్టామన్నారు. పోటీలను నిర్వ హించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశామ న్నారు. మలినేని గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజెస్ మలినేని పెరుమాళ్ళు, బీకే బిర్లా గ్రూప్ సీఈవో శ్రీనివాస రెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 156 / 2024
BETWEEN :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andira) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman. ..Disputant
Vs
Mr. V. Venkata Prasad Babu & Others. ..Opponents
Opponent No 1: Mr.Vipparla Venkata Prasad Babu, S/o.V. Prasannanjaneyulu, Aged 35 years, Prop: M/s.VIP Brands, D.No.8-13-121/3, 12th Line, Nehru Nagar, Guntur. Residing at Flat No.217, Yaganti Sterling, 3rd Line Kalyani Nagar, Palakaluru Road, Guntur.
Opponent No 5: Mr.Shaik Bikari Saheb, S/o.SK.Lalu Saheb, Aged 53Years, Lascar,O/o.Dy.Executive Engineer, N.S.J.C, O & M Sub Division, Lingam Guntla, Narasaraopet (Po & Md), Guntur Dist.
Please take notice that the above Dispute is filed against Opp.No. 1 & 5 of you and three others for recovery of Rs. 1,29,980/-(Rupees One lakhs twenty nine thousand nine hundred eighty only) and the same is posted on **09.12.2025** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.
(By the order of the Deputy Registrar of Chits)
M/s. Dhana Lakshmi Srinivasan Chit Funds, (Andhra) Pvt. Ltd., Guntur.
Rep. by its Branch Manager/ Foreman

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 127 / 2024
BETWEEN :
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andira) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman. ..Disputant
Vs
Mr.S.Radha Krishna&Others ..Opponents
Opponent No 1: Mr.Sonti Radha Krishna, S/o.S.Venkateswara Rao, Aged 33 years, C/o.P.Venkata Swamy, Shadikhana Road, Panja Centre, Penamaluru (Po & Md), Krishna Dist.
Please take notice that the above Dispute is filed against **Opp. No.1** of you and Four others for recovery of **Rs. 2,25,008/- (Rupees two lakhs twenty five thousand and eight only)** and the same is posted on **09.12.2025** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.
(By the order of the Deputy Registrar of Chits)
M/s. Dhana Lakshmi Srinivasan Chit Funds, (Andhra) Pvt. Ltd., Guntur.
Rep. by its Branch Manager/ Foreman

మహారాజశ్రీ గన్నవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 06 / 2023 in O.S. No. 498 / 2009
బిట్వీన్:
జొన్నల వెంకట రఘురామి రెడ్డి ...డి.హెచ్.ఆర్.
మరియు
గెల్లి లోకేశ్వరి(Gelli Lokeswari) ...జె.డి.ఆర్. లు
గెల్లి లోకేశ్వరి(Gelli Lokeswari), భర్త.వెంకటేశ్వరరావు, ప్రస్తుతం నివాసం.డోర్ నెం.3-29-58/ఏ, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఎదురు, కృష్ణ నగర్ 3వలైను, గుంటూరు
పైనెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్.అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు నోటీసులను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయుటకు ది.04-12-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30నిలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్టప్రకారం తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-12-2024
కె.ఎ.విల్సన్, వాది తరపు అడ్వకేట్, 2/3 బ్రాడీపేట, గుంటూరు.

A.L. College of Education, Guntur (Co-Education)
(Recognized by NCTE and Affiliated to ANU, Guntur, A.P.)
Lodge Centre, Guntur - 522 002, Ph : 9440155164
B.Ed., Spot Admission Notification - Category A Seats
Application are invited from eligible candidates for the academic year 2025-2026 B.Ed. spot Admission (Category "A" leftover seats). B.Ed. Application forms are available from College Office. Last date of Submission of applications is **17-04-2025.** Selection will be made as per the APSCHE Guidelines.
Guntur
Date: 14-11-2025
Sd/- Dr. M. Esther Suneela
Principal

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఈపూరు : గ్రంథాలయాల్లో ఉన్న సాహి త్యం, మహనుభావుల జీవిత చరిత్రలు, ఇతర పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు అవసర మయ్యే పుస్తకాలన్నీ ఉంటా యని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం నాగేశ్వరరావు నాయక్ అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయం నందు బాలల దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు నాయక్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని నాగలక్ష్మి పలువురు పాల్గొన్నారు.

మెరుగైన జీవనశైలితో మధుమేహం నియంత్రణ

విశాలాంధ్ర-పెదకూరపాడు: ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా జడ్పీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సిహెచ్ఓ అనుపమ మాట్లాడుతూ మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించుకోవాలంటే ఆహారపు అలవాట్లు మార్చుకోవడం అత్యంత ముఖ్యమన్నారు.వ్యాయామం, ధ్యానం,యోగా వంటి సాధనాలు చేస్తూ మెరుగైన జీవనశైలి పాటిస్తే మధుమేహాన్ని నియంత్రించవచ్చని అన్నారు. హెచ్ఎం రమణ ఆశా కార్యకర్తలు సుఫియా,పరిశుద్ధ,పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర-మాచవరం: మండల కేంద్రమైన మాచవరంలో స్థానిక ఎస్సై తిరుపతి రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు లైసెన్సులు, హెల్మెట్లు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. సరైన ఆధారిత డాక్యుమెంట్లు లేకుంటే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లు అయినా తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, లేకుంటే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. తగు డాక్యుమెంట్లు లేని వాహనాలకు జరిమానా వసూలు చేశారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- రొంపిచర్ల: మండలంలో రొంపిచర్ల, సంతగుడిపాడు గ్రామాల్లో గల శాఖ గ్రంథాలయాల్లో శుక్రవారం నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమైనాయి. స్థానిక శాఖ గ్రంథాలయంలో వారోత్స వాలను ఎంఇఓ డి.బ్రహ్మేశ్వరరావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, కె.శ్రీనివాసరావు, సంతగుడిపాడు కెజిబివి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలశౌరీలు, గ్రంథాలయాధికార్లు కేసరి రమణారెడ్డి,ఎం.నాగుల్ మీరావలి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తలే టీడీపీకి మూల స్తంభాలు

జీవీ, వర్ల రామయ్య

విశాలాంధ్ర-వినుకొండ: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని, కార్యకర్తలకు అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. స్థానిక గంగినేని కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వినుకొండ నియోజకవర్గంలోని పట్టణ, మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ మరియు బూత్ స్థాయిల నూతన కమిటీ బాధ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనను తరిమికొట్టడంలో టిడిపి శ్రేణులు పాత్ర మరువలేనిదన్నారు. నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజాసేవకు అంకితమై చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని, గత ఐదేళ్ల వైసిపి పాలనలో రౌడీయిజం గుండాయిజంతో విర్రవీగి అనేక అరాచకాలకు పాల్పడితే ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్పారని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపునకు కృషిచేసిన టిడిపి కార్యకర్తలకు రుణ పడి ఉన్నానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి శుక్రవారం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. వివిధ కమిటీల బాధ్యులతో వర్ల రామయ్య ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల రాష్ట్రంలో జరిగిన ప్రమాదాల్లో మృతి చెందిన ప్రజలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మానుకొండ వరప్రసాద్, ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - నరసరావుపేట: శాఖ గ్రంథాలయం నరసరావుపేట నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం వైభవంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, సహాయక కార్మిక కమీషనర్ మహబూబ్ సుభాని, చీఫ్ మేనేజర్ ఎల్.డి.ఎం. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కె.ఎస్. రామ్ ప్రసాద్, దుగ్గింపూడి వీరయ్య చౌదరి, అభ్యుదయ భారతి అధ్యక్షులు రత్నాకరం రాము పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, వారు మాట్లాడుతూ పుస్తక పఠనం, గ్రంథాలయాల ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. గ్రంథాలయాల్లో పురాతన గ్రంథాలు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రంథా లయాన్ని దేవాలయంగా భావించి వీలైనప్పుడల్లా సందర్శించాలని తద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం 6,7,8,9,10 తరగతుల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ భారతి, అధ్యక్షులు రత్నాకర్ రాము, వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక కొత్తపేట గీతాంజలి ప్రైమరీ స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి శేషగిరిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జవహర్లాల్ నెహ్రూకు చిన్నారులు అంటే ఎంతో ఇష్టమని, కాబట్టి చిన్నారులు ఆయన తమపై చూపిన అభిమానానికి చిహ్నంగా ఈ వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలను అభ్యసించి భావి భారత పౌరులుగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని కోరారు. చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను విశేషంగా అలరించాయి. కరస్పాండెంట్ వైఎల్ కిషోర్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-మాచవరం: మండలంలోని తురకపాలెం గ్రామంలో ఉర్దూ స్కూల్లో విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ అల్లావుద్దీన్ పాఠశాలలోని విద్యార్థుల అవసరాలను గుర్తించి సుమారు వందమంది పిల్లలకు భోజనానికి సంబంధించి ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాచవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు షేక్ హసన్ వలి, మాజీ సర్పంచ్ షేక్ మహబూవలి, గ్రామ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ వలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు బీరువా బహుకరణ

విశాలాంధ్ర - దాచేపల్లి : ముత్యాలంపాడులోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా శుక్రవారం దాతలు బీరువాను పాఠశాలకు బహుకరించారు. శేషం కొండలు, పద్మావతి దంపతుల కుమారుడు అనిల్ రూ 11 వేలతో ఇనుప బీరువాను తెచ్చి ఉపాధ్యాయులకు అందజేశారు. దాంతో దాత శేషం కొండలును ప్రధానోపాధ్యాయుడు రావినూతల వెంకట సుబ్బయ్యతో పాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

ఏపీయూడబ్ల్యూజే శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పెదకూర పాడు: ఆంధ్రప్రదేశ్ వర్కిం గ్ జర్నలిస్టుల యూనియన్ పెదకూరపాడు శాఖ అధ్య క్షులుగా మునగోటి శ్రీనివా సరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడు లోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నూతన కమిటీని ఏపీయూడబ్ల్యూజే శాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి దాసరి విజయ్ బెన్ని బాబు సమక్షంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మునగోటి శ్రీనివాసరావు (విశాలాంధ్ర), ఉపాధ్యక్షులుగా భూపతి హనుమయ్య (ఈనాడు), కార్యదర్శిగా వెలితోటి అనిల్ కుమార్ (ఆంధ్రప్రభ), సంయుక్త కార్యదర్శిగా పరగటి రాజు (వార్త), కోశాధికారిగా పరుచూరి పూర్ణచంద్ర రావు(ఆంధ్రప్రభ)లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గోగులపాటి దాసు(సాక్షి),దర్శి శేషారావు (ప్రజాశక్తి),చెన్నంశెట్టి బాజీ (నేటి దినపత్రిక సూర్య)తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

కస్తూర్బాలో బాలల దినోత్సవం



విశాలాంధ్ర - దాచేపల్లి : అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శు క్రవారం బాలల దినోత్సవం వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని చోట్ల జవ హర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. దీనిలో భాగంగానే కేసానపల్లిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులైన విజేతలకు నారాయణపురంలోని సరస్వతీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కోట సాయన్న, స్థానిక టీడీపీ నాయకుడు నెల్లూరి రామకోటయ్య బహు మతులు ఇచ్చారు. హెచ్ఎం తోట అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: కార్యాలయంలో నిర్వ హించిన ప్రజా దర్బార్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొని నియోజకవర్గ ప్రజల సమ స్యలను ప్రత్యక్షంగా స్వీకరించారు. తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ ఫిర్యాదు మీది కాదు, నాదే పరిష్కారం వచ్చే వరకు నేను మీతోనే ఉంటా న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా వినడం నా బాధ్యత. అందరూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి వస్తున్నారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టడానికి ప్రతీ ఫిర్యాదుపై చర్య తీసుకుంటాను."అని పేర్కొన్నారు. ప్రజలకు చేరువ కావడానికి ప్రజా దర్బార్ కీలకం అన్నారు. ప్రతి కుటుంబ సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ప్రతి వ్యక్తి జీవితం మెరుగుపడాలంటే గ్రామస్థాయి ఇబ్బందులే ముందుగా తీర్చాలన్నారు. విద్య, వైద్యం, గృహాలు, రోడ్లు, తాగునీరు, పంటలకు మద్దతు వంటి అంశాలు ప్రజల దైనందిన అవసరాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, యువత, మండల స్థాయి బాధ్యులు పాల్గొన్నారు.

KITS AKSHAR INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS
Approved by AICTE, New Delhi
Affiliated to JNTUK, Kakinada
Accredited with "A" Grade by NAAC
EAPCET Code: KITG
NH-16, Opp. Katuri Medical College, Yanamadala, Guntur - 522 019
M: 99517 13366, 99089 78444, 98669 53399, 90300 89039
website: www.kitsakshar.ac.in
ADMISSION NOTIFICATION FOR-M.Tech Course-Category 'B' and Spot Admissions
Category-B Seats (Management Seats) are available in M.Tech (CSE & VLSI Specializations)-1st year for the A.Y 2025-26. Applications are invited for NRI/ Management quota Seats from eligible candidates for Category-B Seats.
PGECET-2025 qualified candidates who have not taken admission in M.Tech course anywhere so far may attend Spot Admission on or before 18/11/2025 in the college campus along with all the Original Certificates, as per the instructions of the Convener, APPGECET-2025.
Sd/- PRINCIPAL

KITS KKR & KSR Institute of Technology and Sciences
AUTONOMOUS
www.kitsguntur.ac.in
Approved by AICTE | Permanently Affiliated to JNTUK, Kakinada
Accredited with "A" Grade by NAAC | Accredited by NBA
Vinjanampadu (V), Vatticherukuru (M), Guntur - 17.
Ph: 99517 13366, 99089 78444, 94419 15837, 94907 75885
ADMISSION NOTIFICATION FOR-M.Tech Course-Category 'B' and Spot Admissions
Category-B Seats (Management Seats) are available in M.Tech CSE (AIML, DS) & VLSI Specializations-1st year for the A.Y 2025-26. Applications are invited for NRI/Management quota Seats from eligible candidates for Category-B Seats.
PGECET-2025 qualified candidates who have not taken admission in M.Tech course anywhere so far may attend Spot Admission on or before 18/11/2025 in the college campus along with all the Original Certificates, as per the instructions of the Convener, APPGECET-2025.
Sd/- PRINCIPAL

8వ పే కమీషన్ అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ గాంధీనగర్ : రైల్వే ఉద్యోగులు,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న 8వ వేతన సంఘం 10 సం.ల క్రితమే ఏర్పాటు కావలసి ఉందని అయితే కేంద్ర ప్రభుత్వ ఇప్పుడు పే కమీషన్ చైర్మన్ ఏర్పాటు చేసి దాని నివేదిక ఇవ్వటానికి ఇచ్చిన సమయం ఎక్కువగా ఉందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందటం కోసమే అలా కాకుండా రానున్న ఏడాదిలోనే అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవటంతో పాటు ప్రతి ఉద్యోగికి తగిన విధంగా వేతనం పెరిగే విధంగా చూడాలని ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ (నూ ఢిల్లీ) స్టాఫ్ సైడ్ జనరల్ సెక్రటరీ శివ గోపాల్ మిశ్రా డిమాండ్ చేశారు. ఈనెల 13 నుండి సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ 55వ వార్షిక సాధారణ మండలి సమావేశాలు విజయవాడలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం కౌన్సిల్ సమావేశాలు అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మిశ్రా మాట్లాడుతూ ఈ సమావేశముల్లో రైల్వే ఉద్యోగులు, ముఖ్యంగా మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చ జరిగిందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సమస్య 8వ వేతన సంఘం పరిగణన కొరకు ఇచ్చిన టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సెస్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ నిబంధనల పట్ల దేశవ్యాప్తముగా ఉద్యోగులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారన్నారు. పే కమిషన్ ఏర్పాటు ద్వారా ఉద్యోగులను ప్రోత్సహించే బదులు వారి ప్రయోజనాలను దెబ్బ తెలియదానికి దారితీసే విధంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి ఇప్పటి వరకు ఏర్పాటు అయిన వేతన సంఘాల అన్నింటి కన్నా ఇవి అత్యంత ప్రతికూలమైన నిబంధనలు గా ఉన్నాయి అన్నారు.పింఛన్‌దార్లు కూడా తీవ్రమైన అసహనానికి గురవుతున్నారన్నారు.నాన్ కంట్రిబ్యూటరీ, ఫండెడ్ పెన్షన్ వంటి పదాలను ఉపయోగించటం ద్వారా పెన్షన్‌ను ఉద్యోగుల హక్కుగా కాకుండా ప్రభుత్వం పై ఏర్పడే ఆర్థిక భారం దృష్టితో చూడటం వలన వారిలో ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ సమావేశంలో హింద్ మజ్దూర్ సభ ఏపి కార్యదర్శి జి.ఎస్.శ్రీనివాసరావు, విజయవాడ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.రామగుప్తా ఎమ్.లీల, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జి.ఉదయ్ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై గ్రామసభ

విశాలాంధ్ర-తిరువూరు: స్వామిత్వ సర్వేతో గ్రామాల్లోని ప్రజలకు వారి స్థలాలకు సంబంధించి కచ్చితమైన హక్కులు అందుతా యని శుక్రవారం మండలం గానుగ పాడు గ్రామంలో స్వామిత్య సర్వేపై గ్రామసభ నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఫణి గోపాల్ మాట్లాడుతూ నిన్న గ్రామంలో కొంత మందికి నోటీసులు ఇచ్చామని ప్రజలకు ఏమైన సమస్యలు, ఇబ్బందులు ఉన్నా సచివాలయంలో ఫిర్యాదు చేయ వచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు టి.పుష్పరాజు, సర్పంచ్ వేమారెడ్డి కృష్ణవేణు, గ్రామ టీడీపీ ఉపాధ్య క్షులు మేకల బాబురావు పాల్గొని గ్రామం లో ఉన్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు.

సదరం స్లాట్ నమోదుకు
మొరాయించిన సర్వర్లు

విశాలాంధ్ర- కూచిపూడి: దివ్యాంగుల వైకల్య నిర్ధారణకు సంబంధించిన సదరం స్లాట్ బుకింగ్ శుక్రవారం నుంచి నిర్వహిస్తామని ప్రభుత్వం నిర్వహించిన విస్తృత ప్రచారంతో దివ్యాంగులుసచివాలయాల వద్ద పడిగాపులు పడ్డారు. దానికి సంబంధించిన వెబ్ సైట్ ఓపెన్ కాక సర్వర్లు మొరాయించడంతో అటు సిబ్బంది ఇటు వివిధ రకాల దివ్యాంగులు గంటల తరబడి నిరీక్షించి సిబ్బంది సూచనతో ఇళ్లకు వెళ్లిపోయారు. సదరంసర్టిఫికెట్ల ద్వారా కొత్త పింఛన్లు దివ్యాంగులకు తొలిరోజు నిరాశే మిగిలింది. గతంలో కూడా సదరం బుకింగ్‌కు నిర్ణయించిన సమయంలో కూడా ఇదే పరిస్థితి సంభవించింది. దీనితో లబ్ధిదారుల పరిస్థితి అయోమయానికి చేరింది.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పాఠశాలలో చదువుతున్న సబ్జెక్టుల్లోని సారాంశాన్ని అర్థం చేసుకుని విద్యార్థులు శాస్త్రవేత్తలుగా పరిశోధకులుగా ఎదగాలని సిబిఎస్ఇ రీజినల్ ఆఫీసర్ పి రమేష్ అన్నారు.ఎడ్యు కార్నివాల్ 2కె25 పేరుతో చిట్టూరి హైస్కూల్ లో ఏర్పాటుచేసిన అకడమిక్ ఎక్స్ పో ను శుక్రవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనుభవ పూర్వకంగా ప్రయోగాలతో విద్య నేర్చుకోవాలన్నారు.ఆట పాటలతో స్వేచ్ఛాయుత వాతావరణంలో నేర్చుకున్న విద్య విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుంది అన్నారు.పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యా విషయకంగా అనేక సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ పి హరిక మాట్లాడుతూ తాము చదువుకున్న విద్యా విషయక అంశాలను విద్యార్థులు ప్రాజెక్టులుగా, మోడల్స్ గా తీర్చిదిద్దినట్లు చెప్పారు. పాఠశాలలోని మొత్తం వెయ్యి మంది విద్యార్థులు 800 కు పైగా నమూనాలను ప్రదర్శించారన్నారు. కమిటీ కార్యదర్శి డి. సుజాత మాట్లాడుతూ విద్యార్థుల పరిపూర్ణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తూ తమ పాఠశాలలో విద్యా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు చెప్పారు. కమిటీ ఉపాధ్యక్షులు యు. వి. పుల్లారావు, ప్రత్యేక అధికారి డాక్టర్ కె రామకృష్ణ, కెబీఎస్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాసు, హిందూ హై స్కూల్ కమిటీ ఆడిటర్ జి. గంగాధర్, కమిటీ సభ్యులు ఏ రామకృష్ణారావు, హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పేటలో న్యాయవాదులు
విధులు బహిష్కరించి నిరసన

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : ఢిల్లీ ఎర్రకోట సమీపంలో ఉగ్రదాడిని ఖండిస్తూ మృతులకు ఘన నివాలర్పిస్తూ తిరుపతి బార్ అసోసియేషన్ న్యాయవాది రాజశేఖర్‌పై హత్యప్రయత్నంను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపోగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదులు మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచివేయాలని, న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు అన్నెపోగ సుందరరావు, రాయపూడి శ్రీనివాసరావు, గోపినాథ్, బూదిద నరసింహారావు, ఆంజనేయులు, శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, నాగరాజు, దాసరి నాగేశ్వర రావు, శ్రీనివాస్ గౌడ్, దాసరి వెంకట కృష్ణ, కరుణాకర్, రత్నబాబు, జగజ్జీవన్ రావు, గురువులు రాజు,రాజశేఖర్, అంకమ రాజు, భిక్షమయ్య,రత్న రాజు, రాజా శేఖర్, శేష కుమారి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ నియంత్రణ పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రతి ఒక్కరు మధుమేహ నియంత్రణ పద్ధతులు పాటిద్దామంటూ పెద తుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.సువర్చల పిలుపునిచ్చారు .శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పెద తుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.సువర్చల అధ్వర్యంలో వైద్యసిబ్బందితో కలసి మధుమేహ నియంత్రణ పద్ధతులు గురించి పాఠశాలల్లో, హాస్పిటల్స్‌లో, సచివాలయాల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సువర్చల మాట్లడుతూ మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయి అధికమైతే వచ్చే వ్యాధి. ఇది శరీరంలో ఇన్సులిన్ స్రావం తగ్గడం లేదా ఇన్సులిన్ పనితీరు సరిగా లేకపోవడం వలన వస్తుంది. అధిక బరువు, స్థూల కాయం, వ్యాయామం లేకపోవడం, అధిక కొవ్వు, చక్కెరలతో కూడిన ఆహారం తీసుకోవడం వంశ పారంపర్య కారణాలు, ఒత్తిడి మరియు నిద్రలేమి వంటి కారణాల వలన వస్తుంది. మధుమేహం వలన గుండెజబ్బులు, మూత్రపిండాల సమస్య, చూపుతగ్గడం, పాద సమస్యలు, గాయాలు నయం కాకపోవడం వంటి సమస్యలు వస్తాయి. రోజుకు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం, పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఎం ఏడుకొండలరావు, సి.హెచ్.పెదిద్దశ్వరి, సూపర్వైజర్ ఎం యేసుదాసు, స్కూల్ ఉపాధ్యాయులు హెల్త్ అసిస్టెంట్ రాజారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-విస్సన్నపేట : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత చిన్నపిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక క్లబ్ భవనంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని క్లబ్ జిల్లా సభ్యులు డా.ఎన్‌టి. వెంకటేశ్వరరావు, డా.బి. రామిరెడ్డి ప్రారంభించగా, సిజెడబ్ల్యుకె. జాన్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిబిరానికి జువ్వా అప్పారావు దాతగా వ్యవహరించారు. చిన్నపిల్లల వైద్యనిపుణుడు డా.గోళ్ల మనోజ్‌కుమార్ వైద్య సేవలందించగా, సభ్యులు ఉచితంగా మందులుపంపిణీ చేశారు. కార్యక్రమంలో 60మంది చిన్నారులు వైద్య సేవలు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు.క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాయల అరుణకుమారి, టి.జగన్మోహన్‌రెడ్డి, కోశాధికారి బి.రవిమోహన్, సభ్యులు జెటి.రాజేంద్ర ప్రసాద్, డా.వీర్ల కిరణ్, దారా సూరిబాబు పాల్గొన్నారు.

రోగికి మైత్రి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మచిలీపట్నం: బందరు మండలం పోలాటి తిప్ప గ్రామానికి చెందిన మోకా సురేష్ కుమారుడు చిరంజీవి మోకా హర్ష (వయసు 8 సంవత్సరాలు) గత ఎనిమిదేళ్లుగా తలసేమియా అనే తీవ్రమైన రక్త సంబ ంధిత వ్యాధితో బాధపడుతూ చెన్నై ఎం.జి.ఎం క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్లు చెప్పిన ప్రకారం, ఈ చిన్నారికి బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ (బిఎంటి) తప్ప శాశ్వత పరిష్కారం లేదని తెలిపారు. ఈ శస్త్రచికిత్సకు దాదాపు రూ.23 లక్షలు ఖర్చు అవుతుందని కుటుంబానికి వివరించారు. అంత స్థోమత లేని కుటుంబానికి సాయం అత్యవసర మైంది. ఈ నేపథ్యంలో, మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ తమ ఆర్థిక పరిస్థితులను పరిశీలించి, తమ వంతు సామర్థ్యంతో రూ. 10వేలు ఆర్థిక సహాయం హర్ష తండ్రి మోకా సురేష్ కు శుక్రవారం అందజేశారు. మా ఫౌండే షన్ సామర్థ్యానికి తగ్గట్టు మా వంతు సహాయం అందించాం. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఏ.ఆర్.కే. వరప్రసాద్, ఫుడ్ కమిటీ చైర్మన్ అనిల్, సభ్యులు సుధీంద్ర కుమార్, వెంకటరమణ, ఉమామహేశ్వర్ రెడ్డి, మోకా రవి పాల్గొన్నారు.

పాఠశాలను న్యాయమూర్తి పరిశీలన

విశాలాంధ్ర- కూచిపూడి : బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా మొవ్వ న్యాయస్థానం న్యాయమూర్తి స్వర్ణలతా ఓగ్లా మార్కామండలకేంద్రమైన మొవ్వ ప్రత్యేక అవసరాలు కలిగిన బాల బాలికలకు నిర్వహించే భవిత పాఠశాలను శుక్రవారం సందర్శించి పిల్లల తీరుతెన్నులను పరిశీలించారు. పిల్లలకు శిక్షణను ఇచ్చే ఐఈఆర్‌టీ సేవలను అభినందించారు. అలాగే భవిత పాఠశాలలోని విద్యార్థులతో పాటు ఎంపీ ఎలమెంటరీపాఠశాలలోని పిల్లలకు తినుబండారాలను పంపిణీ చేశారు. న్యాయస్థాన సిబ్బందితో పాటు ఐ.ఈ.ఆర్.టి.లు కే. వాణిశ్రీ, పి.సాయిశ్రీ, ఎలిమెంటరీ స్కూల్ఇంచార్జ్ ఉపాధ్యాయులు హుస్సేన్ పాల్గొన్నారు.

లక్ష్యాలు సాధించండి

– వసతి గృహం చిన్నారులకు 'కాగిత' ఉద్బోధన

విశాలాంధ్ర-కృత్తివెన్ను: చిన్నారులు చిన్నతనం నుండి సొంత ఆలోచనలతో ఎదిగి అనుకున్న లక్ష్యాలు సాధించాలని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వసతి గృహం విద్యార్థినీలకు ఉద్బోధించారు. మండలంలోని నిడమర్రు గ్రామపంచాయతీ అడువిదొడ్ల గ్రామం వద్ద శుక్రవారం న్యూ హోరిజంటల్ వసతిగృహం వద్ద జరిగిన చిల్డ్రన్స్ డే కార్యక్రమంలో కాగిత ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో శ్రద్ధతో తాము అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. ఎన్నో ఇబ్బందులతో అనంతరం న్యూ హోరిజంటల్ వసతి గృహంలో వసతి పొందుతున్నారని విద్యార్థునీలకు గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఎంతో ఉన్నత ఆశయాలు ఉంటేనే గాని ఇటువంటి వసతి గృహన్నీ నిర్వహించడం సాధ్యం కాదని నిర్వాహకులు మేడిది జాన్సన్ దంపతులను కాగిత అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బస్వాని బంగార్రాజు, ఎఎంసి ఛైర్మన్ ఒడుగు తులసిరావు, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు నాగిడి చెన్నకేశవరావు, యాదిరెడ్డి కొండ, ఉపాధ్యక్షులు సూరగాని బ్రహ్మం, ప్రముఖ న్యాయవాది గాదే శామ్యూల్, శివాలయం ఛైర్మన్ చెకూరి వెంకటరావు, స్థానిక ఎస్సై ఏ పైడి బాబు, అధికారి అన్నీ, పాలపర్తి ప్రకాష్ తదిరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పమిడిముక్కల: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పమిడిముక్కల, మేడూరు శాఖ లలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పమిడిముక్కలలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఖాదర్ బాబ,మేడూరు లో సర్పంచ్ జి.స్వర్ణలత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథా లయ పాలకులు సలార్ షరీఫ్ బి.లావణ్య (మేడూరు) స్థానికులు బి.ఏబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ గన్నవరం మండలం బి బి గూడెం గ్రామానికి చెందిన **కాటూరి సరిత భర్త కాటూరి శ్రీనివాసరావు** (లేటు) ది **12-11-2025వ తారీకున ఉదయం 10:30** సమయంలో గన్నవరంలోని కొత్తపేట రామాలయం పరిసరాలలో తన ఆస్తి తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్ ఉన్న సంచిని పోగొట్టుకున్నారు. ఆ సంచిలో **డాక్యుమెంట్ నెంబర్ 4752 ఆఫ్ 2011** నెంబర్ కలిగిన ఒరిజినల్ దస్తావేజు ఉంది. ఆ దస్తావేజు ఎవరికన్నా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్లుకు **9391619833, 9177777323**కు సంబంధించి అందజేయగలరు అందించిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడుతుంది.

వి.నరేష్, అడ్వకేట్
గన్నవరం, సెల్ : 9177777323.

కూటమితోనే ముస్లిం మైనార్టీల అభ్యున్నతి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ నాయకులు అన్నారు. భారతరత్నం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజున ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ.90కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. హసీమ్ బేగ్, టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా, మైనార్టీ సెల్ నాయకులు ఇలియాస్ పాషా, అబ్దుల్ అజీమ్, ఆసీఫ్ పాషా, షేక్ బాజానీ తదితరులు మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5వేల మసీదులకు సంబంధించి ఇమామ్, మౌజమ్‌లకు గత 12 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించడం హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ సమావేశంలో పలువురు మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-బంటుమిల్లి: గ్రామీణా ప్రాంతలలోని ప్రజల ఆరోగ్య స్థితిగతులపై వైద్యాధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రత్యేకదృష్టి పెట్టాలని కృష్ణాజిల్లా అరోగ్యశాఖ వైద్యాధికారి పి యుగంధర్ అన్నారు. శుక్రవారం బంటుమిల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పి యుగంధర్ అకస్మికంగా సందర్శించి ఆసుపత్రి పరిసరాలను, రికార్డును, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్బంగా సిబ్బందికి సూచనలిస్తూ ప్రతి ఒక్క గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా సిబ్బంది పనిచేయాలన్నారు. రోగులకు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదన్నారు.

రైల్వే డీసీఎంగా కమలాకర బాబు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ డివిజన్ కొత్త డివిజ నల్ కమర్షియల్ మేనేజర్ (డీసీఎం)గా కె. కమలాకర బాబు శుక్రవారం డివిజనల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన గుంటూరు డివిజన్ నుండి ఇక్కడకు బదిలిపై వచ్చారు. అక్కడ ప్రయాణీకుల సౌకర్యాలు, సరుకు రవాణా కార్యకలాపాలు,కస్టమర్-కేంద్రీకృత సేవలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన తన విజయవంతమైన పదవీ కాలం తర్వాత ఈ విభాగంలో చేరారు.వాణిజ్య కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఆయన చేసిన చొరవలను సహోద్యోగులు, వాటాదారులు ఇద్దరూ గుర్తించారు.విజయవాడ డివిజన్‌లో తన కొత్త పోస్టింగ్‌తో ఆయన వాణిజ్య పనితీరును పెంచడం, ప్రయాణీకుల కేంద్రీకృత సేవలను మెరుగుపరచడం, కార్యాచరణ నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో గణనీయంగా దోహదపడటానికి కృషి చేస్తారు.బాధ్యతలు స్వీరించాక డిఆర్ఎం, ఏడిఆర్ ఎంలను, సీనియర్ డీసీఎంను మార్యాద పూర్వకంగా కలిశారు.

స్వామిత్ర ప్రత్యేక గ్రామసభ

విశాలాంధ్ర పెదపారుపూడి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వామిత్ర ప్రత్యేక గ్రామ సభలను మండల ప్రజలు సద్వినియోగించు కోవాలని ఎంపీడీవో జె విమాదేవి ఒక ప్రకటనలో శుక్రవారం అన్నారు. మండలంలోని జువ్వనపూడి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో స్వామిత్ర పథకం కింద గ్రౌండ్ ట్రూ థింగ్, వెక్టరైజేషన్, గ్రౌండ్ వాలిడేషన్ పూర్తిచేసుకుని 9 (2) నోటీసులు ఇవ్వటం జరుగుతుందన్నారు.

ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): భద్రత అనేది కేవలం ఒక ప్రోటో కాల్ కాదు, ఇది ఒక సమిష్టి బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్ఫ్రా) పి. ఇ.ఎడ్విన్ తెలిపారు. విజయవాడ డివిజన్‌లోని దక్షిణ మధ్య రైల్వే, పౌర రక్షణ సంస్థతో కలిసి శుక్రవారం తెనాలి రైల్వే స్టేషన్‌లో అగ్నిమాపక భద్రత, రక్షణ, బాంబు పేలుడు అవగాహనపై సమగ్ర మాక్ డ్రిల్ నిర్వహించారు అగ్నిమాపక భద్రతా విధానాలు, గ్రౌండ్ రెస్క్యూ టెక్నిక్స్, సిపిఆర్ వంటి బేసిక్ లైఫ్ సపోర్ట్ (బిఎల్ఎస్) బాంబు పేలుడు దృశ్యాలను నిర్వహించడంపై అవగాహన వంటి కీలకమైన అత్యవసర ప్రాంతాలపై వివరించారు. రైల్వే సిబ్బంది సంసిద్ధతను పెంపొందించడం, విద్యార్థులు, సాధారణ ప్రజలలో భద్రతా అవగాహన పెంచడం ఈ వ్యాయామం లక్ష్యం. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏడిఆర్ఎం మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో నిరంతర సంసిద్ధత, సమన్వయంతో కూడిన చర్య దాని ప్రాముఖ్యతను వివరించారు. రైల్వే అధికారులు, పౌర రక్షణ బృందాలు,అత్యవసర సేవల మధ్య సమన్వయాన్ని పెంపొందించడానికి, నిజమైన అత్యవసర సమయాల్లో వేగవంతమైన, మరింత సమర్థవంతమైన ప్రతిస్పందనలను నిర్ధారించుకోవడానికి కూడా ఈ మాక్ డ్రిల్ ఉపయోగపడుతుందన్నారు.

విజయోత్సవ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కంకిపాడు : ఎమ్మార్పీఎస్ పోరాట విజయవసభను డిసెంబర్ 4న విజయవాడలోని జింఖానా క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నల్లూరి శేఖర్ తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ కంకిపాడులోని లాకు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టర్‌ను ప్రముఖ సామాజికవేత్త తుమ్మలపల్లి హరికృష్ణ ఆవిష్కరించారు. నల్లూరి శేఖర్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితంగా శాంతియుతంగా ఎంతో సమన్వయంతో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు రిజర్వేషన్లు సాధించుకోవడం ఎంతో హర్షనీయమని అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాటాన్ని మొట్టమొదటిసారిగా గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరాటానికి మద్దతుగా నిలిచి ప్రోత్సహించిన అన్ని వర్గాల ప్రజలకు సామాజికవేత్తలు తుమ్మలపల్లి హరికృష్ణ, కంకిపాడు ఉపసర్పంచి, రాచూరి ఫౌండేషన్ అధ్యక్షులు చిరంజీవి, తాటితోటి నరసింహారావు, ఉప్పులూరు మారేడుమాక సర్పంచులు, లాం సురేష్, ఆదర్శ కుమార్, మాజీ సర్పంచ్ వజ్రకుమారి, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎడ్లపల్లి సురేష్ కుమార్ సిద్ధల దేవదానం, కనగాల మోహన్‌రావు, పాల్గొన్నారు.

సహకార సభ్యురాలికి సాయం అందజేత

విశాలాంధ్ర- విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలో మరణించిన కృష్ణా పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం సభ్యురాలికి శుక్రవారం సంఘం ప్రతినిధులు సాయం అందించారు. వేమిరెడ్డిపల్లి గ్రామ సంఘ సభ్యురాలు వేగి సావిత్రి భర్త శ్రీనివాసరావు ఇటీవల విద్యుద్ఘాతంతో మృతి చెందారు. సంఘం ట్రస్టుబోర్డు ద్వారా రూ.లక్ష ఆర్థికసాయాన్ని వేమిరెడ్డిపల్లి, దుబ్బగూడెం సంఘాల అధ్యక్షులు జువ్వా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

CRANE INFRASTRUCTURE LIMITED
CIN NO : L45209AP2008PLC059135 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE SECOND QUARTER ENDED ON 30-09-2025 (Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended			Six Months Ended		Year Ended
		30-09-2025 (Unaudited)	30-06-2025 (Unaudited)	30-09-2024 (Unadited)	30-09-2025 (Unaudited)	30-09-2024 (Unaudited)	31-03-2025 (Audited)
1	Total Income from Operations	35.31	35.30	35.30	70.61	66.54	137.15
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	10.76	14.52	24.49	25.28	46.11	85.03
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	10.76	14.52	24.49	25.28	46.11	85.03
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	5.05	11.81	19.97	16.85	37.71	66.35
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	5.05	11.81	19.97	16.85	37.71	66.35
6	Equity Share Capital	724.20	724.20	724.20	724.20	724.20	724.20
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	665.90	660.85	620.40	665.90	620.40	649.05
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic:	0.07	0.16	0.28	0.23	0.52	0.92
	Diluted:	0.07	0.16	0.28	0.23	0.52	0.92

Note : 1) The unaudited financial results for the quarter ended September 30, 2025 were recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 14-Nov-2025. The above results for the quarter ended September, 2025 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. However, the Company's Management has excercised necessary due deligence to ensure that the financial results provide a true and fair view of its affairs.
2) The format for un-audited quarterly results as prescribed in SEBI's Circular CIR/CFD/CMD/15/2015 dated: November 30, 2015 has been modified to comply with requirements of SEBI's circular dated July 5, 2016 IND AS and schedule III, (Divison II) to the Companies Act, 2013 applicable to companies that are required to comply with IND AS.
3) Previous period figures are re-arranged/re-grouped wherever necessary
4) The detailed above said financial results is also available on the **website: https://craneinfrastructure.com**

Place : GUNTUR
Date : 14-11-2025

By order of the Board
Sd/- K.PRAVEEN
(Executive Director)

Scan this QR Code for viewing full Financial Report.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No : L74999AP1992PLC014392 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE SECOND QUARTER ENDED ON 30-09-2025 (Rs.In Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended			Half Year Ended		Year Ended
		30-09-2025 (Unaudited)	30-06-2025 (Unaudited)	30-09-2024 (Unadited)	30-09-2025 (Unaudited)	30-09-2024 (Unaudited)	31-03-2025 (Audited)
1	Total Income from Operations	3816.79	4054.29	2908.64	7866.88	6007.30	13921.65
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(367.75)	(107.91)	278.46	(479.86)	573.15	629.65
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(367.75)	(107.91)	278.46	(479.86)	573.15	629.65
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(367.75)	(107.91)	278.46	(479.86)	573.15	629.65
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(367.75)	(107.91)	278.46	(479.86)	573.15	629.65
6	Equity Share Capital	2042.38	2042.38	2042.38	2042.38	2042.38	2042.38
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	4356.09	4723.84	4794.09	4356.09	4794.09	4831.75
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic:	(1.80)	(0.53)	1.02	(2.35)	2.10	2.28
	Diluted:	(1.80)	(0.53)	1.02	(2.35)	2.10	2.28

Notes : 1) The above results for the quarter and six months ended Sept 30, 2025 were reviewed and recommended by the audit committee and approved by the Board of Directors in its Meeting held on 14-Nov-20 25. These results for the quarter and six months ended Sept 30, 2025 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulation, 2015 (as amended). They have given an unqualified report on the above results.
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) (as amended) prescribed under section 133 of the Companies Act, 2013 (as amended) and other recognised accounting practices and policies to the extent applicable.
3) The Company is presently operating in only one business segment i.e. Dairy Products.
4) The Adavinekkalam plant underwent its trial run at the end of December 2024 and the first week of January 2025, subsequently consemcing commercial operations. This transition led to increased Operational expenses and depreciation, contributing to a negative profit for Q4 of F.Y. 2024-25 and also for Q1 & Q2 of FY 2025-26. The company management anticipates tha the plant will achieve breakeven during Q3 of F.Y. 2025-26. This scenario is common in the industrial sector, where new plants often experience initial financial strain due to ramp -up costs. However, with optimized operations and increased production efficiency, the plant is expected to reach breakeven as projected.
5) Previous period figures are re-arranged/re-grouped wherever necessary, in line with the current period presentation.
6) The detailed above said financial results is also available on the **website: https://viratcraneindustries.com**

Place : GUNTUR
Date : 14-11-2025

on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)

Scan this QR Code for viewing full Financial Report.

ఘనంగా బీబీఏలో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ: దివంగత దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బిబిఏ హాల్ లో ఘనంగా జరిగాయి. బీబీఏ అధ్యక్షుడు ఏకే భాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయ వాదులు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం న్యాయవాదులకు, బాల సదన్ బాల బాలికలకు వ్యాసరచన, చర్చ వేదిక పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలకు సీనియర్ న్యాయవాది దిట్టకవి రామ్ చంద్, నకీబ్ అహ్మద్, సప్ప రమేష్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. చర్చవేదికలో మహిళా న్యాయవాది ఏ సరస్వతికి మొదటి బహుమతి, బాలికల విభాగంలో పి జోష్న శ్రియ ప్రథమ బహుమతి, బాలుర విభాగంలో ఎం డి ఫర్హాన్, షేక్‌కరీం, బాలసదన్ నుంచి వచ్చిన బాలిక లలో నిహారిక, రమ్య, సురక్ష బహుమతులు గెలుచుకు న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీని యర్ న్యాయవాది టి వెంకట నవ కుమార్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధానిగా విశేషమైన సేవలందించిన నెహ్రూకు బాలబాలికల పట్ల అమితమైన ప్రేమ ఉండేదన్నారు. ఆయన జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఏకే భాషాను అభినందించారు. సీనియర్ న్యాయ వాది జవహర్ డేవిడ్, భార్గవ్, సీనియర్ న్యాయవాదులు బాల భాస్కర్, పుప్పాల శ్రీనివాసరావు, డి శ్రీహరి, జాయింట్ సెక్రెటరీ, జి వర మహాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ముద్దాడ సత్యనారాయణ, గంగిశెట్టి శివశంకర్, సీని యర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఏషియన్ ఆర్చరీ చాంపియన్ షిప్ ధీరజ్‌కు బంగారు పతకం

విశాలాంధ్రవిజయవాడ స్పోర్ట్స్: దశాబ్దాల తరువాత విజయవాడ చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన ఒలింపియన్ బొమ్మదేవర ధీరజ్ ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ రికర్వ్ విభాగంలో బంగారు పతకం సాధించినట్లు చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్య క్షులు, చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. తన గురువు లెనిన్ ఇచ్చిన శిక్షణ స్ఫూర్తిని ప్రదర్శించి దేశానికి బంగారు పతకాన్ని అందించాడన్నారు. బంగారు పతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్ మరో ఆర్చర్ రాహుల్ను చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు, చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, ఎ.పి.ఎ.ఎ. ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ, కృష్ణా జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి చెరుకూరి కృష్ణకుమారి, కోశాధికారి గొట్టిపాటి ప్రేమ్కుమార్లు వీరిరువురిని అభినందించారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర పెదపారుపూడి: జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం మండలములోని యలమర్రు, పెదపారుపూడి గ్రామాల గ్రంథాలయాలలో ప్రారంభించి నట్లు ఆయా గ్రంథాలయాధికారిణులు జె విజయలక్ష్మి, ఎన్ వి ఎస్ లక్ష్మి లు ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినోత్సవ సందర్భంగా బాలల దినోత్స వం నిర్వహించి విద్యార్థులచే దేశభక్తి గేయాలు ఆలపిం చారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లభనేని వెంకటరావు, రావి పూర్ణ చంద్ర కామేశ్వరరావు, పి అంబేద్కర్, డి సుబ్బారావు, గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే మొబైల్ కోర్టుకు రావాల్సిందే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర రోడ్లపై చెత్త వేసినా, కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించిన వారు ప్రతి వారం నిర్వహి ంచే మొబైల్ కోర్టుకు హాజరు కావాల్సిందేనని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్ర శేఖర్ హెచ్చరించారు. సర్కిల్-1 కార్యాలయం కలరా హాస్పిటల్‌లో సర్కిల్ -1 పరిధిలోని శానిటరీ ఇనస్పెక్టర్లు నమోదు చేసిన 22 కేసులపై 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు శుక్రవారం విచారి ంచారు. నేరం రుజువైన వారికి రూ.9,130 జరి మానా విధించారు. మరొకసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటా మని మేజిస్ట్రేట్ హెచ్చరిం చారు. కమిషనర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్తవేసి నగర పరిశు భ్రతకు భంగం కలిగిం చినా, మురుగు కాలువల్లో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగించినా, రోడ్లపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపా రం నిర్వహించిన వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని హెచ్చరి ంచారు.ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, సోమరాజు, శ్రీధర్, శానిటరీ సూపర్వై జర్లు, శానిటరీ ఇనస్పె క్టర్లు పాల్గొన్నారు.

పేదవారి కలలు సాకారం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కంచికచర్ల : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా రాష్ట్రవ్యాప్తంగా పేదవారి కలలను సాకారం చేస్తూ నిర్వహిస్తున్న మూడు లక్షల గృహప్రవేశాల కార్యక్రమం ఒక మహోత్సవాన్ని సృష్టిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ మహోత్సవంలో శు క్రవారం కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో మరింత ఉత్సా హంగా జరిగింది. చెవిటికల్లు గ్రామానికి చెందిన షేక్ జాన్ సైదా నూతన గృహప్రవేశం సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో ఎమ్మెల్యే సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొని ప్రసంగిస్తూ ఇల్లు అనేది ప్రతి పేద మనిషి కలఅని, ఆ కలను నిజం చేయడం తమ ప్రభుత్వ ధర్మం అన్నారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, సొసైటీ అధ్యక్షులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌కి కేబీఎన్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాత పరీక్ష ఇంటర్వ్యూ తదితర విభాగాల్లో అత్యు త్తమ ప్రతిభ కనబరిచి తమ విద్యార్థులు వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు నిర్వహిం చిన క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి కృష్ణవేణి అని చెప్పారు. శుక్ర వారం కళాశాలలో నిర్వహించిన అభినం దన సభలో ఆమె మాట్లాడుతూ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కంపెనీలో తమ విద్యార్థిని జి. వైష్ణవి ఎనిమిది లక్షల రూపాయల ప్యాకేజీ తో ఎంపికైందన్నారు. ఏషియన్ పెయింట్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలో శ్రీరంగ రాజ భట్టర్, జి చిరంజీవి రూ.6.3 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు చెప్పారు. కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి విద్యార్థులకు కమ్యూనికేటివ్ ఇంగ్లీష్, రీజ నింగ్ తదితర అంశాలలో ఉచిత శిక్షణ ఇస్తు న్నట్లు చెప్పారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి శ్రీనివాసు, హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి. ఎల్ రమేష్, అసిస్టెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ రమేష్ విద్యార్థులను అభినందించి సత్కరించారు.

బెజవాడ రాజారావు హైస్కూల్‌లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ విద్యాధర పురంలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని బాలల దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక పాలనా విధానం కాదని, అది ఒక జీవన విధానమని, లక్ష్యాన్ని సాధించ లేని జ్ఞానము నిరుపయోగమైనదన్నారు. సెక్రటరీ శ్యామ్ ప్రకాష్ మాట్లాడుతూ పిల్లల సంక్షేమం, విద్య వారి హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమ న్నారు. ప్రిన్సిపాల్ కేవీఎల్.ప్రసన్న మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం, అభం శుభం తెలియని ఆపసి మనసులు అప్పుడే పరిమళించిన పువ్వులు, పూయిస్తూ హృద యా లను ప్రేమతో నింపే చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థిని శ్రీకీర్తి కీబోర్డు వాయిస్తూ ఉండగా, 8వ తరగతి విద్యార్థినులు వేదశ్రీ, రేణుక ముజ్జీజ తోలు బొమ్మల ఆటలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

పోలీసు జాగిలం 'షీబా'కు అంత్యక్రియలు

విశాలాంధ్ర-విజయవాడ(క్రైం): ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో సుమారు 8 సంవత్సరాలు పాటు స్నిపర్ డాగ్‌గా విశేష సేవలందించిన డాగ్ షీబా అనారోగ్య కారణా లతో శుక్రవారం కన్నుమూసింది. పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు పోలీసు డాగ్ షీబా మృతిపై శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు షీబా భౌతికాయానికి సీఎస్‌డబ్ల్యు డీసీపీ ఎస్‌వీడి ప్రసాద్, ఏసీపీ కృష్ణంరాజు హెడ్‌క్వార్టర్ ఏసీపీ ప్రేమ్ కుమార్, అధికారులు పోలీసు డాగ్ షీబా పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు. పోలీస్ జాగిలం 'షీబా' ఇది లాబ్రా డార్ రీట్రీ వర్ జాతికి చెందింది. 2016 డిసెంబర్ 12వ తేదీ జన్మించిం ది. దీన్ని మంగళగిరి శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏఆర్. హెచ్‌సీ డి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొంది ంది. ఎక్స్‌ప్లోజివ్స్‌ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించడం, ఎనిమిదేళ్ల పాటు షీబా తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించింది. వివిధ బందోబస్తుల్లో, ప్రము ఖుల పర్యటనలలో ఎటువంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముఖ్య పాత్ర వహించింది.

నేటి బాలలే రేపటి పౌరులు : బాలాజీ

విశాలాంధ్ర - గుడివాడ : నేటి బాలలే రేపటి పౌరులని బాలల్లో ఉన్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు గుర్తించి మెరుగుపరిస్తే వారు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారని ఎంఇఓ బి.బాలాజీ అన్నారు. శుక్రవారం రూరల్ మండలంలోని చిరిచింతల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ మాట్లాడుతూ చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన్ని తలుచుకుంటూ, పిల్లలంటే చాచా నెహ్రూకు చాలా ఇష్టమని ఆయన తలకు టోపీ, కోటు, గులాబీ ధరించే వారిని ఆయనకు గుర్తు చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిరిచింతల గ్రామ సర్పంచ్ తోట వీరరామయ్య, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కర్రె రమ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఎం.సి బాలాజీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

స్మార్ట్ పోల్స్ సర్వేకు నిబద్ధత

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీహార్‌లో ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని మా స్మార్ట్ పోల్ సర్వే సంస్థ చెప్పిందే జరిగిందని స్మార్ట్ పోల్ సర్వే సంస్థ ప్రతినిధి నూకల శ్రీనివాసరావు తెలి పారు. శుక్రవారం గాంధీ నగర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ విజయవాడ కేంద్రంగా మూడు దశాబ్దాల పొలిటికల్ సర్వేలలో అనుభవం ఉన్న మా స్మార్ట్ పోల్ సర్వే సంస్థ అనేక రాష్ట్రాలలో సర్వేలు నిర్వహిస్తుంది గతంలో మా సంస్థ చేసిన సర్వే ఫలితాలు చాలా దగ్గరగా వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో చేసిన సర్వేలో కూడా కూటమి ప్రభు త్వం అధికారంలోకి వస్తు ందని అలాగే ఢిల్లీలో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ముందే చెప్పామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అనాడు జరిగిన ఎన్నికలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ముందే చెప్పామని అలాగే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిందని అలాగే బిహార్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి మేము చెప్పిన ట్టుగానే మా ఫలితాల ప్రకారం విజయం సాధించిం దని అన్నారు.ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు నూకల నాగేశ్వరావు , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - ఘంటసాల: ఘంటసాల శాఖ గ్రంథాలయంలో 48 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ జాతీయ జెండాను ఎగురవేసి వారోత్సవాలను ప్రారంభించారు. బాలల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనంతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని, తద్వారా రుగ్మతలు రూపుమాపు తాయన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ గ్రంథాల వారోత్సవాల్లో తమ తమ నైపుణ్యాన్ని పరీక్షించుకోవాల న్నారు. జె శ్రీనివాసరావు హెచ్ఎం ఎంపీపీ స్కూల్ ఘంటసాల సునీత గ్రామస్తులు పాల్గొనగా, గ్రంథాలయాధికారి యం శరత్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.

వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణకు ఫ్రైడే డ్రై డే నిర్వాహణపై నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఇందిరా కాలనీ క్రాస్ రోడ్, కృష్ణలంక ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు వీఎంసి సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బయోలజీస్ట్ కామేశ్వర రావు, హెల్త్ అసిస్టెంట్ బలరామ్ సింగ్, శానిటరీ ఇనస్పెక్టర్లు, మలేరియా అధికారులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర వీరులపాడు: మండల ఆర్యవైశ్య 35వ కార్తీక వన సమారాధన అల్లూరు గ్రామంలోని మామిడి తోటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి నాళ్ళ సత్యంబాబు పాల్గొన్నారు. దంపతులచే సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం..అనంతరం సహా పంక్తి భోజనం కార్యక్రమం నిర్వహించారు. వీరులపాడు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పబ్బతి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధి చిన్ని రామ సత్యనారాయణ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి అమరా మోహనరావు, పమిడిమర్రి సాంబశివరావులను అభినందించారు. వారిద్దరిని శాలువాతో సత్కరించారు. వీరులపాడు మండల ఆర్యవైశ్య సంఘ కోశాధికారి దూపుగుంట్ల శ్రీనివాసరావ, వీరులపాడు మండల ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి ధూపుగుంట్ల శ్రీనివాసరావు (క్లాత్ మర్చంట్)లు అనం తరం జరిగిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పమిడిమర్రి పెద్ద జగన్, పమిడిమర్రి చిన్న జగన్, సీతారామయ్య, పబ్బతిరాజా, దూపుగుంట్ల సాంబశివరావు, సేగు సత్యనారాయణ, దూపుగుంట్ల మహేష్, పబ్బతి గోపాల్, వెంకటేష్, కటకం నరేంద్ర, సాయి కిరణ్, కుమార్, జగదీష్, దూపుగుంట్ల రాము, పమిడిమర్రి సత్యనారాయణ, పమిడిమర్రి రామకృష్ణ, దూపు గుంట్ల హనుమాన్, కటకం నరసింహారావు, పాల్గొన్నారు.

ఐస్ హాకీలో ఏపీ జట్టుకు స్వర్ణం

విశాలాంధ్ర-పెనమలూరు: జాతీయస్థాయి పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ప్రాతినిద్యం వహించి స్వర్ణ పథకంను స్పాట్ స్పైన్ ఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థులు సాధించారని స్కూల్ ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం స్కూలు ఆవరణలో జరిగిన విలేఖరుల సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ ఉత్తరా ఖండ్ డెహ్రాడూన్‌లో జరిగిన ఐస్ హాకీ (బ్యాండీ) పోటీలలో ఏపి జట్టుకు ప్రాతినిద్యం వహించిన మా విద్యార్థులు అండర్ 19 విభాగంలో 8వ తరగతి విద్యార్థి అబ్దుల్ సత్తార్, అండర్ 10 విభాగంలో 2వ తరగతివిద్యార్థి అబ్దుల్ ఆఫ్షీన్ స్వర్ణపథకాలను సాధించారని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో- మచిలీపట్నం : గూడూరు, పెదన మండలాల్లో గురు వారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ విస్తృతంగా పర్యటించి దాన్యం కొనుగోలు కేంద్రాలు, వరిపైరు, తేమ శాతం పరీక్షించే పరికరాలను, గోతం సంచులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన గూడూరు, కంకటావ, ఆకులమన్నాడు గ్రామాల్లో పర్యటించి గ్రామ వ్యవసాయ సహాయకులతో మాట్లాడి పంట వివరాలు, రైతు సేవా కేంద్రంలో తేమశాతం పరీక్ష పరికం, మిల్లర్ల వద్ద ఉన్న తేమశాతం పరీక్ష పరికరం ఒకే విధంగా తేమశాతం చూపిస్తున్నాయాఅని, ఎంతమంది రైతులు మిల్లర్లతో అనుసంధానమై ఉన్నారని కలెక్టర్ అడిగారు. గూడూరు గ్రామ విఏఏ జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ గ్రామంలో 30 ఎకరాల్లో వరికోతలు జరుగుతున్నాయని, 305 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, రైతు సేవా కేంద్రం ఒకటిలో 3 వేల గొతం సంచులు, ఆర్ఎస్కేలో 2 వేల గోతం సంచులు మొత్తం 5 వేల గొతం సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతం 6 కోత యంత్రాలు నడుస్తున్నాయని, పగలు మాత్రమే కోతలు జరుగుతున్నాయని, ధాన్యంలో తేమ 20 శాతం ఉంటుందని, ఆరబెట్టిన తర్వాత 17 నుంచి 18 శాతం వరకు ఉంటుందన్నారు. ఇప్పటికే దుర్గా మాణిక్యం గూడూరు, ప్లాటినం ఇండస్ట్రీ చిలకలపూడి మిల్లర్లతో మాట్లాడి సిద్దంగా ఉంచుకున్నామని విఏఏ కలెక్టర్‌కు తెలిపారు.రాబోయే రోజుల్లో కోతలు ఎక్కువై ధాన్యం ఎక్కువగా వస్తే ఇతర మిల్లులతో ముందుగా మాట్లాడి సిద్దంగా ఉండాలన్నారు. కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేవని చెప్పటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి గూడూరు మండలం కంకటావలో దెబ్బతిన్న ఎలకుర్రు మరికికాలువ వంతనను, అక్కడి వరిపైరును పరివీలించారు. వంతెన బాగు చేయించాలని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామ న్నారు. కంకటావలోని శ్రీకృష్ణ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శి ంచి పరిశీలించిన అనంతరం ఆకులమ న్నాడు మార్గమద్యంలో నారికేళ్ళపాలెంలో కౌలు రైతు ఎర్రంశెట్టి గంగయ్యకు చెందిన కోతకోసి ఆరబెట్టిన ధాన్యాన్ని, గోతం సంచులను పరిశీలించారు. అక్కడి విఏఏ తో మాట్లాడి ధాన్యం వివ రాలు అడిగి తెలుసుకున్నారు. 15మంది రైతులు 742 క్వింటాళ్ల ధాన్యాన్ని తీసుకు రాగా వారికి 17 లక్షల రూపాయల మేరకు ధాన్యం డబ్బులు చెల్లించడం జరిగిందని విఏఏ కలెక్టర్‌కు వివరిం చారు. పెదన మార్కెట్ యార్డ్ లోని మండల వ్యవసాయ అదికారి కార్యాల యం సందర్శించి పెదన ఒకటి, మడక గ్రామాలకు సంబందించి ధాన్యం కొనుగోలు వివరాలుగ్రామ వ్యవసాయ సహాయకులనడిగి తెలుసుకుని, రైతు సేవాకేంద్రం ,షెడ్యూల్ రికార్డులు, గోతం సంచులు కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిదులతో మాట్లాడుతూ గూడూరు, పెదన మండలాల్లో వరి ధాన్యం కొనుగోలుకు సిబ్బంది సిద్దంగా ఉన్నార పరిశీలనకు వచ్చానని, అన్ని చోట్ల నాణ్యత గల గోనెసంచులు ఉన్నాయని, రానున్న రోజుల్లో వరికోతలు పెద్దఎత్తున జరిగే అవకాశం ఉన్నందున అన్నింటిని సిద్దంగా ఉంచారా లేదా అని ఆరా తీశామ న్నారు. పక్వానికి రాని ధాన్యాన్ని తీసుకొస్తే కేంద్రాల్లో అంగీకరిం చరని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అదికారి ఎన్. పద్మా వతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాంప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిలు మణిథర్, రమాదేవి, గూడూరు తహసీ ల్దారు రాజ్యలక్ష్మీ, డిటి. ఆంజనేయులు, పెదన ఆర్ఐ విజయలక్ష్మీ, గ్రామ వ్యవసాయ సహాయకులు పూజిత, ప్రభాకర్, మీనాక్షి, సుభాష్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నతుడు

ఘనంగా సర్దార్ 150 యూనిటీ మార్చ్ ర్యాలీ

విశాలాంధ్ర మచిలీపట్నం టౌన్ : మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ 150 యూనిటీ మార్చ్ ర్యాలీలో మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఎక్తా దివాస్ లో భాగంగా జిల్లా పరిషత్ హాల్ నుండి కోనేరు సెంటర్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. మాజీ ప్లామెంట్ సభ్యులు మరియు ఆర్టీసీ చైర్మన్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో అతిధులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించవచ్చని, ఆయనను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. భారత స్వతంత్ర్య సమరయోధునిగా కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతను సాధించిన మహానేతగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నతుడని కొనకళ్ళ నారాయణరావు అన్నారు. మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అని, ధైర్యం, దేశ భక్తికి ప్రతీక అని, ఆయన త్యాగం కర్తవ్య నిబద్దత, ధృడ సంకల్పం భారత యువతకు ప్రేరణ అన్నారు. కార్యక్రమంలో కృష్ణ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఎన్. ఉష, కృష్ణ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎం. శ్రావణి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ , కృష్ణాజిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, బిజెపి పార్టీ నాయకులు పంతం గజేంద్ర, పుష్పాల రాము, వాలంటీర్లు, యువత పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి తప్పనిసరిగా ప్రణాళిక ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో నిర్మించే ప్రతి భవన నిర్మాణానికి తప్పనిసరిగా టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి ప్లాన్ తీసుకుని నిర్మాణం చేపట్టాలని నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ తెలిపారు. స్థానిక శుక్రవారం కార్మెల్ నగర్ తదితర ప్రాంతాల్లోని అనధికార భవన నిర్మాణాలను నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార భవన నిర్మాణాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా నిర్మించిన అనధికారిక భవన నిర్మాణాలను తొలిగిస్తున్నారని తెలిపారు. నగర ంలోని భవన నిర్మాణ దారులు, బిల్డర్లు, భవన నిర్మాణాలకు, రెన్యోవేషన్స్‌కు ఖచ్చితంగా నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అనుమతులు తీసుకోవాలని లేని పక్షంలో అనధికారిక భవన నిర్మాణాలను తొలిగించటం జరుగుతుందని హెచ్చరించారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన కృష్ణాజిల్లా మండలాలు :
నాగాయలంక, పామర్రు, ఉంగుటూరు, గూడూరు, గుడ్లవల్లేరు, పెడన రూరల్,

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

అగ్రశ్రేణి క్రియేటర్లతో శామ్‌సంగ్ టీవీ ప్లస్ ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అగ్రగామి ఉచిత ప్రకటన ఆధారిత స్ట్రీమింగ్ టెలివిజన్ సేవ శామ్‌సంగ్ టీవీ ప్లస్, ఇప్పుడు ప్రపంచంలోని అగ్ర సృష్టికర్తలతో భాగస్వామ్యం కుదుర్చుకుని, వారి ప్రత్యేక ఫాస్ట్ ఛానెల్‌లను నేరుగా ఇంటిలోని పెద్ద తెరపై తీసుకువస్తోంది. భారతదేశంలో ప్రారంభించిన ఆరు ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఛానెళ్లలో, మార్క్ రాబర్ మొట్టమొదటి ఉచిత ప్రకటన ఆధారిత స్ట్రీమింగ్ టీవీ ఛానెల్ ప్రపంచ ప్రీమియర్ కూడా ఉంది. ప్రస్తుతం, శామ్‌సంగ్ టీవీప్లస్ 160కి పైగా ఛానెళ్లను అందిస్తూ, దేశవ్యాప్తంగా 14 మిలియన్లకు పైగా శామ్‌సంగ్ స్మార్ట్ టీవీలలో అందుబాటులో ఉంది. 71 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లను కలిగిన మార్క్ రాబర్, నాసా మాజీ ఇంజనీర్, ఆవిష్కర్త, విద్యావేత్త, ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన సృష్టికర్తలలో ఒకరు. ఇప్పుడు టెలివిజన్ ప్రేక్షకులకు శాస్త్రం, సృజనాత్మకత, వినోదం కలగలిసిన అనుభవాన్ని అందిస్తున్నారు.

దృష్టి లోపం ఉన్నవారి కోసం ఏఐ స్మార్ట్ గ్లాసెస్‌ను ఆవిష్కరించిన బెంగళూరు విద్యార్థి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): బెంగళూరుకు చెందిన 19 ఏళ్ల తుషార్‌షా, దృష్టి లోపం ఉన్నవారి కోసం ఏఐ స్మార్ట్ గ్లాసెస్ ను ఆవిష్కరించాడు. స్టెల్లర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండవ సంవత్సరం చదువుతున్న ఈ ఇంజనీరింగ్ విద్యార్థి, ఒక గాడ్జెట్‌ను మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత, ఆవిష్కరణ కలయికను ప్రతిబింబించే పరిష్కారాన్ని అందించాడు. అతని ఆవిష్కరణ, పెర్సీవియా దృష్టి లోపం ఉన్నవారికి సహజమైన గ్లాసెస్ శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 జాతీయ విజేతలలో అతనికి స్థానం సంపాదించింది. శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో సంస్థ యొక్క ప్రధాన విద్యా కార్యక్రమం. ఇది యువ ఆవిష్కర్తలను వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తుంది. ఈ సంవత్సరం కార్యక్రమం ఏఐ ఫర్ ఎ సేఫర్, స్మార్టర్ అండ్ ఇంక్లూజివ్ భారత్, ఫ్యూచర్ ఆఫ్ హెల్త్, హైజీన్ అండ్ వెల్-బీయింగ్ ఇన్ ఇండియా, ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబిలిటీ వయా టెక్నాలజీ, సోషల్ చేంజ్ త్రూ స్పోర్ట్ అండ్ టెక్ అనే అంశాలపై కేంద్రీకృతమైంది. ఈ థీమ్‌లలో ఆవిష్కరణాత్మక పరిష్కారాలను అందించిన నాలుగు విజేత జట్లు ఐఐటి ఢిల్లీలో ఒక కోటి రూపాయల విలువైన మద్దతును పొందాయి.

కేశ్ కింగ్ గోల్డ్ పేరుతో ఇమామీ కేశ్ కింగ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రఖ్యాత హెయిర్ కేర్ బ్రాండ్ కేశ్ కింగ్‌కు ఒక సరికొత్త రూపాన్ని ఇవ్వడానికి రీ బ్రాండింగ్ చొరవలో ప్రథమాంశంగా కేశ్ కింగ్ గోల్డ్ ను ప్రవేశపెట్టారు. దీనివలన బ్రాండ్ కు ఒక క్రొత్త గుర్తింపు, ప్రతిపాదన, ప్యాకేజింగ్ కు ఒక సరిక్రొత్త, ఆకర్షణీయమైన స్థానం పొందింది. ఈ రీబ్రాండింగ్ చొరవ కారణంగా ఇమామి తన బ్రాండ్ కేశ్ కింగ్ కోసం ఒక ప్రత్యేక వ్యూహాత్మక మార్పును స్వీకరించింది. ఉత్పత్తి ఈ సరిక్రొత్త రూపం కారణంగా గ్రాహకులకు అత్యున్నత నాణ్యత, సమర్థత, ఉపయోగాల లాభం సరిక్రొత్త రూపంలో పొందగలరు. బ్రాండ్ ఆయుర్వేద పారంపర్యతను చెదరకుండా నిలుపుతూ ఈ సరిక్రొత్త ఉత్పత్తి గ్రాహకుల కోరికలను అనుసరించి తయారు చేయబడింది. ఇందులో గ్రో బయోటిన్, ప్లాంట్ ఒమేగా 3-6-9 వంటి ప్రముఖ వైజ్ఞానిక శక్తివంతమైన క్రియ కలిగిన మూలపదార్థాలతో 21 నమ్మకమైన ఆయుర్వేద వివిధ మూలికల తత్వాలు ఉన్నాయి. ఇది జుట్టు పెరుగుదల, జుట్టు రాలిపోవడాన్ని అరికట్టడానికి క్లినికల్లీ సర్టిఫికెట్ పొందింది.

బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - విజయవాడ ఎడ్యుకేషన్ : శుక్రవారం భవానీపురం అక్స్ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవముగా నిర్వహించారు. గుంటూరు అక్స్ఫర్డ్ స్కూల్ చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి , వైస్ చైర్మన్ అరుణ్ రెడ్డి, డైరెక్టర్స్ విజయ్ రెడ్డి, జోసెఫ్ రెడ్డి సహకారంతో, ముఖ్యఅతిథిగా విచ్చేసిన అక్స్ఫర్డ్ స్కూల్స్ విజయవాడ రీజినల్ ఇంచార్జ్ ఆర్. యలమందరావు నేతృత్వంలో, ప్రిన్సిపాల్ రమ్యలక్ష్మి సహకారంతో రెడ్ హౌస్ టీం ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి ఆర్.ఐ యలమందరావు చేతుల మీదుగా మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి విద్యార్థులు చదువుల్లో, పాటల్లో, ఆటల్లో అన్నింటిలో ముందంజ వేయాలని వ్యాఖ్యానించినారు.

విజయవాడలో అల్ట్రావైలెట్ స్పేస్ స్టేషన్ ప్రారంభం

– ప్రోగ్రెసివ్ వీల్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ నగరంలో ప్రముఖ ఎలక్ట్రానిక్ బైకల బ్రాండ్ అల్ట్రావైలెట్(యూవీ) స్పేస్ స్టేషన్‌ను ప్రారంభించింది. ప్రోగ్రెసివ్ వీల్స్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ నూతన అత్యాధునిక షోరూమ్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్ట్రావైలెట్ సీఈవో, సహక వ్యవస్థాపకుడు నారాయణ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా ఎంపికైన విజయవాడ నగరంలో తమ నూతన యూవీ స్పేస్ స్టేషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. విజయవాడ, పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాలను అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. విజయవాడలోని నూతన షోరూమ్‌లో ఎక్స్-47 క్రాస్ ఓవర్, ఎఫ్-77 సూపర్ స్ట్రీట్, ఎఫ్-77 ఎంఏసీహెచ్2 వాహనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తిగల కస్టమర్లు తమ షోరూమ్‌ను సందర్శించి, టెస్ట్ డ్రైవ్ చేసి అద్భుతమైన అనుభూతిని పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అల్ట్రావైలెట్ బిజినెస్ అండ్ సేల్స్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గజానన్ ఉమరేకర్, ప్రోగ్రెసివ్ వీల్స్ సంస్థ నిర్వాహకులు దినేష్‌కుమార్ గురిపూటి, అడుసుమిల్లి ధీరజ్ నాగ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మార్కెట్లలో గిరిజన ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధం

– కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): 'వన్ ధన్ నుంచి వ్యాపార్ ధన్'గా పరివర్తన చెందాలని, ఎగుమతి సామర్థ్యం ఉన్న అన్ని గిరిజన ఉత్పత్తులకు ఈ-కామర్స్ వేదికలు, వస్తు ప్రదర్శన, అమ్మకాలకు సంబంధించిన అంతరాజ్తీయ సౌకర్యాలు, టోకు- రిటైల్ వాణిజ్య వ్యవస్థలతో సహా వివిధ మార్గాల ద్వారా వాణిజ్య శాఖ నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఢిల్లీలో జరిగిన గిరిజన వ్యాపార సమ్మేళనం-2025లో ఈ మేరకు ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువాల్ ఓరం కూడా హాజరయ్యారు. గిరిజన వ్యవహారాలు, సాంస్కృతిక మంత్రిత్వ శాఖల సహకారంతో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పరిశ్రమల అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) ఈ సమ్మేళనాన్ని నిర్వహించింది. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తోన్న జనజాతీయ గౌరవ్ వర్ష్ సమయంలో చేపట్టిన ఈ సమ్మేళనం ఒక కీలక ఘట్టంగా నిలిచిపోతుంది.

దేశంలో తొలిసారిగా పాలీక్యాబ్ హౌస్ వైర్లకు గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): ప్రముఖ కేబుల్స్, వైర్ల తయారీదారు అయిన పాలీక్యాబ్, హౌస్-వైర్ల విభాగంలో తమ ప్రధాన ఉత్పత్తి పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్లస్ కోసం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ-ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి ప్రతిష్టాత్మక గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్‌ను పొందింది. ఈ సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి కంపెనీగా నిలువటంతో పాటుగా తమ పర్యావరణ పరిరక్షణ మైలురాయిని సాధించింది. ఈ గుర్తింపు సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన, అధిక-పనితీరు గల విద్యుత్ పరిష్కారాలను అందించడంలో పాలీక్యాబ్ అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది. గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ ఉత్పత్తి పర్యావరణ శ్రేష్ఠతను, దాని జీవిత చక్రంలో ముడి పదార్థాల సేకరణ నుండి తయారీ, వినియోగం, పారవేయడం వరకు ధ్రువీకరిస్తుంది. విద్యుత్ పరిశ్రమలో గ్రీన్ ఆవిష్కరణలను ముందుకు నడిపించడంలో పాలీక్యాబ్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తుంది. గ్రీన్‌ప్రో సర్టిఫికేషన్ అనేది జీవితచక్రం అంతటా దాని పర్యావరణ పనితీరు ఆధారంగా ఉత్పత్తులను అంచనా వేసే ప్రతిష్టాత్మక పర్యావరణ లేబుల్. భద్రత, మన్నిక, పర్యావరణ ప్రభావం తగ్గించటం కోసం కఠినమైన ప్రమాణాలను పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్లస్ కలిగి ఉంది. ఇది గృహాలు , వాణిజ్య ప్రాజెక్టులకు అనువైనదిగా చేస్తుందని పాలీక్యాబ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ బి2సి ఇష్విందర్ సింగ్ ఖురానా పేర్కొన్నారు.

మలబార్ హంగర్-ఫ్రీ వరల్డ్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్, భారతదేశంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో అగ్రగామి సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, దాని ప్రతిష్టాత్మక ' హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమాన్ని ఇథియోపియాకు విస్తరిస్తున్నట్లు వెల్లడించింది. భారతదేశంతో పాటు జాంబియాలో దాని పరివర్తన విజయం అందించిన విజయపు స్ఫూర్తితో , ఈ కార్యక్రమం ఇప్పుడు ఆఫ్రికా ఖండంలో దాని తదుపరి దశ వృద్ధిలోకి ప్రవేశించింది. 'హంగర్ ఫ్రీ వరల్డ్' నమూనా, ఒక భారతీయ సంస్థ స్థానికంగా సాధించిన విజయం నుండి ప్రపంచ ప్రభావాన్ని ఎలా తీర్చిదిద్దగలదో సూచిస్తుంది. దాని నికర లాభాలలో 5శాతం స్థిరంగా పెట్టుబడి పెట్టడం ద్వారా - భారతదేశంలో తప్పనిసరి సీఎస్ఆర్ కేటాయింపు 2% కంటే రెట్టింపు కన్నా ఎక్కువ - కార్పొరేట్ సామాజిక బాధ్యత స్థాయి, నిజాయితీని పునర్నిర్వచించడంను మలబార్ కొనసాగిస్తోంది,

సురక్షిత డిజిటల్ లావాదేవీల కోసం తెలివైన పద్ధతులు

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): వినియోగదారులు డిజిటల్ మార్గాలనే ఉపయోగించాలని కోరుకుంటున్న నేపథ్యంలో, తక్షణ లావాదేవీల సౌకర్యం కూడా ఖర్చు అలవాట్లను ప్రభావితం చేస్తోంది. ఈ-కామర్స్ మాత్రం విలువ పరంగా ఆధిపత్యాన్ని కొనసాగించింది. యూపీఐ, క్రెడిట్ కార్డులు, డిజిటల్ వాలెట్లు వంటి డిజిటల్ చెల్లింపు పద్ధతుల వినియోగం పెరుగుతున్న తరుణంలో, వినియోగదారులు ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండటం, అందుబాటులో ఉన్న ఆఫర్లు, డీల్స్‌ను తెలివిగా వినియోగించుకోవడం, అలాగే సురక్షితంగా, నిరంతరాయంగా చెల్లింపులు చేయడం ఎంతో కీలకం. అంతర్జాతీయ మోసాల అవగాహనా వారోత్సవం సందర్భంగా, భారతదేశంలో అతిపెద్ద క్రెడిట్ కార్డ్ సంస్థ అయిన ఎస్‌బీఐ కార్డ్, వినియోగదారులు అన్ని రకాల ఆర్థిక లావాదేవీలలో అప్రమత్తంగా ఉండాలని, అలాగే ధైర్యంగా, భద్రంగా షాపింగ్ చేయడానికి కొన్ని ముఖ్యమైన భద్రతా సూచనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచిస్తుంది "నమ్మకమైన ప్లాట్‌ఫారమ్ లలోనే షాపింగ్ చేయాలి. స్క్రీన్ షేరింగ్ మోసాలను నివారించండి. ఆఫర్లు, డీల్స్‌ను నిర్ధారించండి. రివార్డ్ పాయింట్లు రీడీమ్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండండి. లావాదేవీ అలర్టులు. ఫిషింగ్ ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండండి. డివైస్‌లు, యాప్‌లను అప్‌డేట్‌లో ఉంచండి. ఎల్లప్పుడూ బలమైన పాస్‌వర్డ్‌ను ఎంచుకోండి. గోప్యమైన సమాచారాన్ని ఎప్పుడూ పంచుకోవద్దు. పేమెంట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి" అనే ముఖ్యమైన అంశాలను పాటించడం ద్వారా సురక్షిత డిజిటల్ లావాదేవీలు సాధ్యమవుతాయి.

ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో కేఎల్‌యూ పూర్వ విద్యార్థినికి డబుల్ గోల్డ్

విశాలాంధ్ర-విజయవాడ: ఢాకాలో నిర్వహించిన ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ 2025లో రెండు బంగారు పతకాలు సాధించి ఎంతో ప్రతిభాను కనబరిచిన తమ పూర్వ విద్యార్థిని వి. జ్యోతి సురేఖ వెన్నంకు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. అత్యద్భుతమైన నైపుణ్యం , పోటీ పటిమను ప్రదర్శించిన జ్యోతి, మహిళల వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్‌తో పాటు, మహిళల జట్టు విభాగంలో కూడా స్వర్ణ పతకాన్ని సాధించి, భారత్ సాధించిన నాలుగు పతకాలలో మూడు గోల్డ్ మెడల్స్‌కు కీలక పాత్ర పోషించారు. సెమీఫైనల్లో తైపీ ఆటగాళ్లైన చెన్ సి-యూ పై 149-143 తేడాతో విజయం సాధించిన ఆమె, ఫైనల్లో భారత యువ ప్రతిభ ప్రితికా ప్రదీప్‌పై 147-145 తేడాతో గెలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. అంతకుముందు, ప్రితికా మరియు దీప్షికాతో కలిసి జ్యోతి మహిళల జట్టు టైటిల్‌ను భారత్‌కు అందించారు. దక్షిణ కొరియాపై 236-234 తేడాతో గెలిచిన ఈ జట్టు, నాలుగు ఎండ్స్‌లోనూ 59 పాయింట్లతో అద్భుతమైన స్థిరత్వం చూపింది.

ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్ 2.0

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలోని ఫర్టిలిటీ కేర్ అందించే అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఒయాసిస్ ఫెర్టిలిటీ, 16 సంవత్సరాల విశ్వసనీయతతో, అధునాతన సంతానోత్పత్తి చికిత్సల ద్వారా జన్మించిన 11 మంది ప్రతిభావంతులైన, అర్హులైన పిల్లలకు ఒయాసిస్ ఆయుష్మాన్ స్కాలర్‌షిప్‌లను అందించి వార్షికోత్సవాన్ని జరుపుకుంది. విద్యా రంగం, కళలు, సంస్కృతి, క్రీడలు, ఆవిష్కరణలు, అసాధారణ విజయం అనే నాలుగు విభాగాల్లో ఈ స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఒబ్స్టెట్రిక్స్, గైనకాలజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్. జయంతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పట్ల యువ విజేతల నిబద్ధతను ప్రశంసించారు. హైదరాబాద్‌లోని ఒబ్స్టెట్రిక్స్, గైనకాలజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్. జయంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, "వంధ్యత్వం రోజురోజుకూ పెరుగుతున్న ఆరోగ్య సమస్య అన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ విద్యాధరపురంలో భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు హాజరయ్యారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలతో చలసాని ఆంజనేయులు, భవిత్ సెంటర్ ప్రిన్సిపాల్ జే సునీత నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించు కొని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లో వేడుకలకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిత్ సెంటర్లో ప్రత్యేక అవసరతలు కలిగిన విద్యార్థిని, విద్యార్థులకు అందిస్తున్న సేవలు తెలుసుకొని అభినందించారు. కొంత సేపు ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థులతో సరదాగా గడిపడం సంతోషంగా ఉందన్నారు. సాధారణ విద్యార్థులుగా తీర్చి దిద్దండంలో భాగంగా వారికి కావలసిన సేవలు అందించడం సంతోషదాయకం అన్నారు. ఎంతో ప్రేమ, జాలి ,దయ, సహనంతో ప్రత్యేక అవసరాలు విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం భవిత స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జే సునీత మాట్లాడుతూ భవిత్ సెంటర్ నందు ప్రతి పండుగను, వేడుకను నిర్వహిస్తున్నామని తెలిపారు, భవానిపురంలో మొట్టమొదటిసారిగా ప్రత్యేక అవసరతలు కలిగిన పిల్లల కోసం భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ స్థాపించడం జరిగిందన్నారు. సెంటర్ నందు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, ఆక్యుపేషన్ థెరపీ వంట సేవలతో పాటు పిల్లలు వారి దయనందిక కార్యక్రమాలు చేసుకునే విధంగా వారికి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు సెంటర్ లో అనుభవం ,అర్హత కలిగిన సిబ్బందితో ప్రత్యేక అవసరతలు కలిగిన పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు .సెంటర్ సేవల కొరకు 99 85 95 1397 నెంబర్ నీ సంప్రదించాలని కోరారు కార్యక్రమం. అనంతరం ప్రత్యేక అవసరతలు ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య అతిథి చలసాని ఆంజనేయులు ప్రిన్సిపాల్ జె సునీత స్వీట్స్ తో పాటు ఫాన్సీ డ్రెస్సుల్లో వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో పిఎన్‌బి రిటైల్ రుణమేళా

విశాలాంధ్ర-పెనమలూరు : పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు అందుబాటులో పంజాబ్ నేషనల్ బ్యాంక్ రిటైల్ రుణమేళాను నిర్వహిస్తుందని పిన్‌బి విజయ వాడ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్ అన్నారు. శుక్రవారం పోరంకి పిన్‌బి కార్యాలయంలో రిటైల్ రుణమేళా ప్రారంభోత్సవ కార్యక్ర మంలో ముఖ్య అతిధిలు విజయవాడ సెక్రటరీ రఘురామ్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ మరియు బిల్డర్ టి వంశీకృష్ణ, పిన్‌బి డిప్యూటీ జనరల్ మేనేజర్ బి నరేష్, విజయవాడ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఖాతాదారులకు నూతనంగా గృహ రుణాలకు, వాహన రుణాలకు, వ్యక్తిగత, విద్యా, ఆస్తితనఖా రుణాల పై ప్రత్యేక వడ్డీ రేట్లు, ప్రాసిసింగ్ ఛార్జీల ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు రుణాల మంజూరు పై ఇస్తున్న ప్రత్యేక రాయితీలను, వెసులుబాటును ప్రజలకు వివరించారు.

కోడికత్తుల తయారీపై పోలీసుల దాడి

విశాలాంధ్ర- విస్సన్న పేట : విస్సన్నపేటలో కోడికత్తుల తయారీ కేంద్రాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. విస్సన్నపేట గ్రామంలో కోడికత్తులు తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు తిరువూరు సీఐ కె.గిరిబాబు, విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ, పీఎస్ఐ కె.ఉమామహేశ్వం రెడ్డిల ఆధ్వర్య ంలో దాడులు నిర్వహించగా, నడకుదురు సర్వేశ్వరరావు, నడకుదురు చంద్ర శేఖర్, జవ్వాజి సురేంద్రలను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 400 కోడికత్తులు, కత్తులు తయారు చేసే మోటారు యంత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు.

ఘనంగా విద్యావికాస్‌లో బాలల దినోత్సవం

విశాలాంధ్ర - గుడివాడ : భవిష్యత్తు చదువులోనేఉంది పిల్లల ందరూ చదవాలి చదువే భవిష్యత్‌కి బలమైన ఆయుధం అని విద్యావికాస్ డైరెక్టర్ కొమినేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విద్యావికాస్ హైస్కూలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది మూడు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను పురస్కరించుకుని త్రిగుణోత్సవం నిర్వహించారు. బాలల దినోత్సవ సందర్భంలో పాఠశాల డైరెక్టర్ సాంబశివరావును సిబ్బంది,తల్లిదండ్రులు సత్కరించారు. ఈ సందర్భంగా రేష్మాచౌదరి మాట్లాడుతూ విద్య అనేది జీవితాన్ని మార్చగల అస్త్రం. ప్రతి విద్యార్థి తనలో ఉన్న ప్రతిభను గుర్తించి, దానిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ ఏడాది పాఠశాలకు మూడు అవార్డులు తీసుకు వచ్చిన సాంబశివరావును అభినందించారు. అనతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యునైటెడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వయునైటెడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మొవ్వ న్యాయవాదులు మొవ్వ న్యాయస్థాన విధులు బహిష్కరిం చారు. విజయవాడ, తిరుపతి న్యాయవాదులు పి గౌతమ్ రెడ్డి,ఏ రాజశేఖర్‌ల పై హత్యా యత్నం జరిగటంతో నిరసన తెలియజేసిన న్యాయవాదులు వారిద్దరి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిర్వహించిన ఈ నిరసన కార్యక్ర మంలో యునైటెడ్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు కొడాలి మురళి, పులి శ్రీనివాసరావు, యార్లగడ్డ చిన్నారావు తాడిశెట్టిరాంబాబు, కొల్లూరు రామాంజ నేయులు, పోతుల శ్రీనివాస్,తుటారంప్రసాద్, ఎం. సరస్వతి, శ్రీపతి బాల సుబ్రమణ్య స్వామి, ఆకుల శివ, బొల్లా అశోక్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లాబార్ ఫెడరేషన్ సూచనల ప్రకారం బెజవాడ బార్ న్యాయ వాది పి గౌతమ్ రెడ్డి, తిరపతిబార్ న్యాయవాది ఏ రాజశేఖర్ ఎటంప్టటుమర్దరుకు నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు.

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ట్రైనీ ఐఏఎస్‌లు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా స్థానిక పటమట రెల్లిస్ కాలనిలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛత సేవా కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్‌లు పాల్గొని శ్రమదానం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్‌తో కలిసి పటమటలోని రెల్లిస్ కాలనీ, ఆటోనగర్, అజిత్‌సింగ్ నగర్ ప్రాంతాల్లో పర్యటి ంచారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలు నిర్వహిస్తోన్న వ్యాపార కేంద్రాలను వీక్షించారు. అందులో భాగంగా రాగ మిత్ర మహిళా సమాఖ్యలోని కె.రాజ కుమారి చేస్తున్న విస్తరాకుల వ్యాపారం, వి.ఝాన్సీ రాణి చేస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వాహణను సందర్శించి వారితో ముచ్చటించారు. అనంతరం పటమటలోని అన్న క్యాంటీన్ ను సందర్శించిటంతో పాటు అజిత్‌సింగ్ నగర్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, వీధి కుక్కలకు అనిమల్ బర్త్ కంట్రోల్ ఆపరేషన్లు, వ్యర్థపదార్థాల నుంచి సంపదను సృష్టించే అజిత్‌సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లోని వివిధ ప్లాంట్ల గురించి, ప్రజలకు విజ్ఞానం కలిగించే రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ పి.సత్యకుమారి, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

జీవన ఎరువుల ప్రాముఖ్యతపై శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన ఘంటసాలలో పంటలలో జీవన ఎరువుల వ ప్రాముఖ్యతపై బాపట్ల వ్యవసాయ కళాశాల విదార్థినులు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో శిక్షణ చర్చా గోష్ఠి నిర్వహించారు. కేవికే సమ న్వయ కర్త డా. డి. సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతా దులో రసాయన ఎరువులు వినియోగిస్తున్నారని, దీని ప్రభావం భూమిలో ఉన్న సూక్ష్మ జీవులపై అధికంగా ఉందని, వాటి సంఖ్య క్రమేణా తగ్గుతుందని తద్వార నేల ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుందని రైతులకు తెలిపారు.

ఎన్ఎస్ఇలో ఖాతాలు 24 కోట్ల మైలురాయి

విశాలాంధ్ర-విజయవాడ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్ఈ) మరో మైలురాయిని చేరుకుంది. నవంబర్ 2025 నాటికి ప్రత్యేకమైన ట్రేడింగ్ ఖాతాల సంఖ్య24 కోట్లు 240 మిలియన్లు దాటింది. ఇది, గత ఏడాది అక్టో బర్‌లో 20 కోట్ల 200 మిలియన్లు మార్క్‌ను అధిగమించిన తర్వాత కేవలం ఒక సంవత్సరంలో సాధించిన మైలురాయి. ప్రత్యేకంగా రిజిస్టర్డ్ పెట్టుబడి దారుల సంఖ్య 12.2 కోట్లకు అక్టోబర్ 31,2025 నాటికి చేరింది, సెప్టెంబర్ 22, 2025 నాటికి 12 కోట్ల 120 మిలియన్లు ప్రత్యేక రిజిస్టర్డ్ పెట్టుబడి దారుల మైలురాయిని అధిగమించింది.మహారాష్ట్ర 4 కోట్లకు పైగా ఖాతాలతో 17శాతం వాటా అగ్రస్థానంలో ఉంది, దీని తరువాత ఉత్తరప్రదేశ్ 2.7 కోట్లు, 11 శాతం, గుజరాత్ 2.1 కోట్లు, 9శాతం, పశ్చిమ బెంగాల్ 1.4 కోట్లు, 6 శాతం, రాజస్థాన్ 1.4 కోట్లు, 6శాతం ఉన్నాయి. మొదటి ఐదు రాష్ట్రాలు మొత్తంపెట్టుబడిదారుల ఖాతాలలో సుమారు49శాతం వాటాను కలిగి ఉండగా, మొదటి 10 రాష్ట్రాలు 73శాతం పైగావాటాను కలిగి ఉన్నాయి.

గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న గ్రేడ్-శాఖ గ్రంథాలయంలో నవంబర్ 14 నుంచి 20 వరకు జరగనున్న కార్యక్రమాలను శుక్రవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ప్రారంభించారు.అనంతరం జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా (బాలల దినోత్సవం) నెహ్రూ చిత్రపటానికి పూల మాలలను వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ విద్య ప్రతి మనిషిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే శక్తి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యను సమాజ ప్రగతికి ముఖ్య ఆయుధంగా భావిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయాల అభివృద్ధిపై విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కూడా డిజిటల్ లెర్నింగ్, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, ఈ-లైబ్రరీ సదుపాయాల ఏర్పాటు వంటి అనేక సంస్కరణలను అమలు చేస్తున్నారన్నారు.జ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు విద్యార్థులకు భవిష్యత్తు నిర్మాణంలో పునాది రాళ్లు అని, జగ్గయ్యపేట గ్రేడ్-శాఖ గ్రంథాలయంలో క్రమం తప్పకుండా చదువు కునే పలువురు విద్యార్థులు తాజాగా విడుదలైన డీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియామకాలు పొందడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని పుట్టాలి అంటే గ్రంథాలయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో గ్రంథాలయ సదుపాయాలను విస్తరించడం, కొత్త పుస్తకాల కొనుగోలు, డిజిటల్ వనరుల ఏర్పాటు, చదువరులకు అనువైన వాతావరణం కల్పించడం కోసం అన్ని చర్యలు తీసుకుంతున్నట్లు తెలిపారు. యువత పఠన సంస్కృతిని అలవర్చుకుని విద్యలో ప్రమాణాలు పెంచుకొని, రాష్ట్ర అభివృద్ధికి భాగస్వాములవ్వాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్‌లు గొట్టే నాగరాజు,పేరం సైదేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇనుపనూర్తి రాజు, పితాని శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మొవ్వలో గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వారం రోజులపాటు జరిగే 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములను గ్రామ సర్పంచ్ తూముపూర్ణచంద్ర రావు శుక్రవారంజాతీయ పతాక ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగానే అంగన్వాడీ చిన్నారులకు ప్రాథమిక పాఠశాలలోనిఒకటి రెండు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. గ్రంథాలయ పాలకురాలుతూములూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సర్పంచ్ తోపాటు గ్రంథాలయ అభివృద్ధి మండలి అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు, నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు తాతినేని పూర్ణచంద్రరావు, పొట్లూరి బ్రహ్మేశ్వరరావు,శీలం బాబురావు, పోతార్లంక సుబ్రహ్మణ్యం,విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు మండవ వెంకట కృష్ణారావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం.. మనోవికాసం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు మనోవికాసానికి దోహదపడుతుందని, ఇది పౌర గ్రంథాలయాలు వలనే సాధ్యం అవుతుం దని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. శుక్రవారం స్థానిక అరండల్‌పేట లోని జిల్లా గ్రంథాలయంలో జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, శాసనసభ్యులు గల్లా మాధవి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయడం ద్వారా ప్రాథమిక స్థాయిలోనే విద్యకు బలమైన పునాదులు వేయవచ్చని తెలిపారు. గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఆదర్శ మైన సమాజాన్ని నిర్మించడానికి గ్రంథాలయ వారోత్స వాలు ఉపయోగపడతాయని తెలియజేశారు. రాష్ట్ర గ్రంథా లయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రంథా యాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నాయి. విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రంథాలయానికి తప్పకుండా వచ్చి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవాలన్నారు. శాసనస భ్యులు మాధవి విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. విద్యార్థు లచే గ్రంథాలయ నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వడ్లాణం హరిబాబు, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బ రత్నమ్మ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ సభ్యులు మగతల పద్మజ, ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద, కన్నా విద్యా సంస్థల అధినేత కన్నా మాస్టర్, గుళ్ళపల్లి సేవా సంస్థ మేనేజింగ్ ట్రస్టీ గుళ్ళపల్లి సుబ్బారావు, డిప్యూటీ లైబ్రేరియన్ కందుల రూన్సీ లక్ష్మి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా వ్యాప్తంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. మొదటి రోజు ఆయా శాఖ గ్రంథాలయాల్లో భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పలు అంశాలలో విద్యార్థులకు పోటీలకు నిర్వహించారు.

పట్టాభిపురం శాఖలో: స్థానిక పట్టాభిపురం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా మొదటిరోజు గ్రంథాలయ ప్రతిజ్ఞతో ప్రారంభించి, భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వారి పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అతిథిగా హాజరైన రిటైర్డ్ ఆర్‌టీబీ ఈడీ వై.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్లు నయీం, కె.శివరామకృష్ణ, రిటైర్డ్ హెడ్మాస్టర్లు జీవీఎల్ నారాయణ, జీవీ రమణ, జెడ్జీఎస్ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ ఎస్‌కే ఖాన్, జె.వీరారెడ్డి పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలు గ్రంథపాలకురాలు పి.సత్యసిరీష ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

ఎస్‌వీఎన్ కాలనీలో: స్థానిక ఎస్‌వీఎన్ కాలనీ శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జాస్తి వెంకటకృష్ణా రావు, సత్యనారాయణ రావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్మయ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఏటుకూరు శాఖలో: స్థానిక ఏటుకూరు శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా మొదటిరోజు గ్రంథాలయ ప్రతిజ్ఞతో ప్రారంభించి, భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని వారి పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. స్థానిక కార్పొరేటర్ డి.లక్ష్మి దుర్గయ్య మాట్లాడారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వి.వాణి, గ్రేడ్ 3 గ్రంథపాలకుడు గిరిధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ శాఖ గ్రంథాలయం, బాలికల గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నెహ్రూ చిత్రపటానికి సర్పంచి తోకల సరోజిని పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాల ప్రాధాన్యత, విశిష్టత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కొండ చిన్నపరెడ్డి, ఏ.నాగమల్లేశ్వరి, చింతల భాస్కరరావు, ధర్మారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రత్తిపాడులో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప సర్పంచ్ బాపతు వెంకటేశ్వర రెడ్డి వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.అరుణ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాకాని సురేష్, 12వ వార్డు మెంబర్ దబ్బిరి వెంకటేశ్వరరావు, చిన్నం శ్రీకాంత్, గింజుపల్లి శివరాం ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెదకాకానిలో: పెదకాకాని శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పెదకాకాని మండల విద్యావనరుల అధికారి బి.వెంకటరమణయ్య ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవం, చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, అలాగే భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయాధికారి సంధ్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో దేశభక్తి గేయాలు, శతక పద్య పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్(ఎల్ఈ) స్కూల్ ఉపాధ్యాయులు పి.జ్యోతి, వి.రాధిక, టీవీ నాగలక్ష్మి, స్థానిక పెద్దలు ఎస్.సంగీత రావు, ఎల్.కిషోర్, బి.ప్రభాకర్, ఎస్.ఏసుపాదం, బి.ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగళగిరిలో: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ప్రారంభము బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్.ఆనందరావు సీకే జూనియర్ కాలేజ్ లెక్చరర్ పాల్గొని నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం తాడేపల్లి శాఖ గ్రంథాలయంలో భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు గన్ని శ్రీనివాస విశ్వనాథ మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్స్ విభాగంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతగా గన్నే శ్రీనివాస విశ్వనాథన్ వ్యవహరించారని గ్రంథాలయ అధికారి షేక్ నాగూర్ భాష తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.శ్రీలత, టీజే శారద పాల్గొన్నారు.

వ్యాయామం, సమతుల్య ఆహారంతో 'మధుమేహం' నియంత్రణ

డాక్టర్ పీవీ రామకుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహాన్ని నియంత్రించడానికి నిత్య వ్యాయామం, సమతుల్య, ఆరోగ్యకరమైన ఆహారం, సమయానికి సరైన మందులు, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవటం అత్యంత కీలకమని ఎస్వీఆర్ షుగర్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ రామ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక పశువుల హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఎస్వీఆర్ షుగర్ హాస్పిటల్ నందు జరిగాయి. ఈ సందర్భంగా రోగులు, వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు కలిసి చేసిన డయాబెటిస్ వాక్‌తో వేడుకలు ప్రారంభించారు. అనం తరం డాక్టర్ రామకుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం అలవాటు చేసుకుని భవిష్యత్తులో మధుమేహాన్ని నివారించుకోవాలని కోరారు. అధిక బరువు (ఒబెసిటీ) ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య అని, ఇది 200కు పైగా వ్యాధులకు కారణమవుతుందన్నారు. ప్రస్తుతం ఒబెసిటీ చికిత్సకు ప్రభావవంతమైన, సురక్షిత మైన మందులు అందుబాటులో ఉన్నాయని, ఒబెసిటీ క్లినిక్ తమ ఆసుపత్రిలో ప్రత్యేకంగా పని చేస్తోందని తెలి ారు. అనంతరం డెంటిస్టు డాక్టర్ కమల మాట్లాడుతూ ప్రతి మధుమేహ రోగి సంవత్సరానికి కనీసం ఒకసారి దంత పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. సైకాలజిస్ట్ డాక్టర్ సరోజా ఇంట్లో, ఉద్యోగ స్థలంలో ఒత్తిడిని తగ్గించే సులభమైన పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. కార్యక్రమంలో 150 మందికిపైగా పాల్గొని డయాబెటిస్ వాక్, బ్లడ్ షుగర్ పరీక్ష, డెంటల్ చెకప్ చేయించుకున్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోండి

విశాలాంధ్ర-పొన్నూరు : నియోజకవర్గ పరిధిలోని కాపు పేద ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కాపు సేవా సమితి నిర్వాహకులు చందు వెంకటేశ్వరరావు అన్నారు. శు క్రవారం పట్టణంలోని సాయి దివ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పదవ తరగతి ఆపై విద్యార్హత కలిగి ఉండి ఈ ఏడాది విద్యను కొనసాగించుచున్న అభ్యర్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా ఉపకార వేతనాలు తులసి గ్రూప్ అండ్ కంపెనీ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల కోసం పొన్నూరు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగున్న నాగార్జున టైప్ ఇన్స్టిట్యూట్, చేబ్రోలు గ్రంథాలయం ఎదురుగా గల సుమాంజలి ఆరోగ్య కేంద్రము పెదకాకాని మెయిన్ రోడ్డు ఓం సాయి ఆటోమొబైల్స్ వద్ద లభించునని తెలిపారు. మరిన్ని వివరాలకు కొండపల్లి భావన్నారాయణ-9949989918, చింతల నాగ శ్రీనివాసరావు-6305986905, వడాల శెట్టి నాగమల్లేశ్వరరావు-9849364160, వల్లంశెట్టి శ్రీధర్-9949935136 సంప్రదించాలని కోరారు.

జవహర్ లాల్ నెహ్రూకు ఘన నివాళి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెద కాకాని మెయిన్ సెంట ర్‌లో పండిట్ జవహర్ లాల్ నెహ్రు 135వ జయంతి సందర్భముగా పీసీసీ కార్యదర్శి గద్దం పాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధానిగా అనేక సేవలు అందించారన్నారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లడానికి, భారీ పరిశ్రమలు స్థాపించటానికి కృషి చేశారన్నారు. వ్యవసాయ అభివృద్ధికి నీటి పారుదల ప్రాజెక్టులను స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు జొన్నల వెంకట రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇల్లా కిషోర్, సామాజిక కార్యకర్త జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు వాహనం ధ్వంసం

విశాలాంధ్ర-రెంటచింతల: పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న ఓ హోంగార్డు ద్విచక్రవాహ నాన్ని గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం తెల్లవారు జామున నిప్పు పెట్టి తగలపెట్టారు. రాత్రి విధులు ముగించుకొని తెల్లవారుజా మున సుమారు 5 గంటల సమయంతో ఇంటి ముందు వాహనం నిలిపి పై అంత స్తులో ఉన్న నివాసానికి వెళ్లారు. వాహనం తగులబడుతున్న సమాచారం తెలుసుకొని కిందకు వచ్చే సమయానికే పూర్తిగా కాలింది. పోలీసులు రహస్యంగా విచారణ జరుపుతు న్నారు. సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

మానవ హక్కుల ఉల్లంఘనలను వ్యతిరేకిద్దాం వారిని కాపాడుదాం

హ్యూమన్ రైట్స్ కమిటీ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా కానీ, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం గుంటూరు జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ కృషి చేస్తుందని పేర్కొంది. స్థానిక కొరిటపాడు లోని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ కార్యాలయంలో గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ స్టేట్ చైర్మన్ డాక్టర్ శ్యామల జయ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత, వరల్డ్ వైడ్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ అధినేత ఉడుముల వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి హాస్టల్ సెక్రెటరీ కే వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో గాని, పట్టణ ప్రాంతంలో ప్రధాన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ ఎం వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో ఉపాధ్యక్షులుగా సయ్యద్ యూనస్, బి గోపిరెడ్డి, వి.చంద్ర ఓబుల్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా, ఎం సుధీర్, ఉమెన్ కన్వీనర్‌గా ఆర్ శైలజ, ఉమెన్ కో కన్వీనర్‌గా ఎండి అని తాబి, సోషల్ మీడియా కన్వీనర్‌గా చెరుకూరి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్‌గా ఎం వినాయక్ కృష్ణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.